## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన


క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులును కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తివ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.


*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (0133)2460866, 2461955, 2460309*
*Phones: (0133) 2460866 E-mail : shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*


మహాపూర్ణాహుతి పుస్తకమాల - 3

# యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1



పండిత శ్రీరామశర్మ ఆచార్య

దేవ దక్షిణగా సాధ్యమైనంత ఎక్కువ సమయం, అంశ,
ప్రతిభా దానాన్ని సమర్పించుకుంటాను

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 3

# యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1

హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట

**పండిత శ్రీరామశర్మఆచార్య**

అనువాదము :

**డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ**

ఎమ్.ఎస్‌సి, పిహెచ్.డి.


ముద్రణ

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## విషయసూచిక


1. ప్రాణవంతులైన ప్రతిభావంతులను వెదకుట 1
2. వినూత్నదిశలో ఉప్పొంగుతున్న విశిష్టత 12
3. ప్రతిభను పెంచుకునే తథ్యములు, సిద్ధాంతములు 21
4. యుగసృజన నిమిత్తము ప్రతిభావంతులకు సవాల్ 31
5. ప్రతిభా సంవర్ధనకొరకు మూల్యము చెల్లింపవలసినదే 41
6. ప్రతిభ యొక్క బీజాంకురములు ప్రతివొక్కరిలోనూ విద్యమానమైవున్నాయి 49
7. పెద్ద పనులకు వరిష్ఠ ప్రతిభలు 61
8. ఉత్కృష్టతతో సంబంధము పెట్టుకుని, ప్రతిభ యొక్క అనుదానాలు పొందండి 72


ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్.

# యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1

## సంక్షిప్త పరిచయము

భగవత్ సత్తా మనకి అతి దగ్గరలోను, సునిశ్చితముగా వుండే స్థానము ఒకటే. అది అంతరంగములో వుండు ప్రాణాగ్ని. దానిని తెలుసుకొని, పెంపొందించుకోగలిగితే మనిషి ఏమేమి ధారణ చేయగలడో, అవన్నీ పొందగలుగుతాడు. ప్రాణవంతులైన ప్రతిభాసంపన్నులలో ఆ ప్రాణాగ్ని నిష్పత్తి సామాన్యుల కంటే ఎక్కువగా వుంటుంది. అదియే ఆత్మబలము - సంకల్పబలము అనికూడ చెప్పబడింది.

పరశువేదిని స్పృశించినంతనే ఇనుము బంగారంగా మారుతున్నదా, లేదా అనేదానిలో ఎవరికైనా అనుమానం వుంటేవుండవచ్చు; అయితే మహాప్రతాపవంతుడు-ఆత్మబలసంపన్నుడయిన వ్యక్తి అసంఖ్యాకులను తన అనుయాయులుగా-సహాయకారులుగా మార్చివేసుకుంటాడు అన్న విషయము నిశ్చయమైనదే. ఇలాంటి ప్రతిభావంతులే ఎప్పటినుండో ప్రపంచమును మార్చారు. మార్చేందుకు కావల్సిన భూమికను తయారుచేశారు. ప్రతిభ **ఎవరిమీదా ఆకాశంనుండి కుఱవదు. అది లోపలినుండే మేల్కొంటుంది.** అగ్రవర్ణులనేకాక అది

కబీర్‌దాస్ మరియు రైదాస్ లాంటివారినికూడ వరించగలదు. బలవంతులను, అందమైనవారలను విడిచి గాంధీ వంటి బలహీనమైన శరీరముగలవానిని లేక చాణుక్యుని వంటి కురూపిని కూడ వరిసస్తావున్నది. అది ఎవరిలో అయితే మేలుకొంటుందో; వారు **సాహసము-సువ్యవస్థ** అను రెండు గుణాలలో దేనినైనా అభ్యసించి - క్రమశిక్షణతో పాటించగలిగితే, వారికి సర్వతోముఖీప్రగతి ద్వారములు తెరువబడతాయి. **ప్రతిభాపరిష్కారము లేక తేజస్వితను వృద్ధిపరచటమనేది నేడు అత్యంతతప్పనిసరిగా చేయవలిసిన పని.** వీటి ఆధారంగానే నవయుగానికి పునాదిఱాళ్ళు వేయబడతాయి.


**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/-లు    3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు    ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com




## 1. ప్రాణవంతులైన ప్రతిభావంతులను వెదకుట

కాలముయొక్క కోరిక ననుసరించి రెండు ఒత్తిళ్ళు ఈరోజులలో నిరంతరము పెరుగుతూవున్నాయి. అందులో ఒకటి వ్యాపించివున్న అవాంఛనీయతలతో ఘర్షణ మరియు వాటిని ఓడించుట; రెండవది నవయుగనిర్మాణవ్యవస్థ కు క్రియారూపాన్నిచ్చే సామర్థ్యము. వ్యక్తిగత అతి చిన్న పరిధిలోకూడ ఈ రెండు పనులు అత్యంత కష్టసాధ్యము వుంటాయి; కానీ ఎక్కడైతే దేశము, సమాజము లేక ప్రపంచము అనే ప్రశ్న వస్తుందో, అక్కడ కష్టముల నిష్పత్తి అసాధారణగా పెరుగుతుంది.

ప్రగతిపథాన ముందుకు సాగేటందుకు దానికి అనుగుణ్యామైన యోగ్యత, కర్తవ్యనిష్ఠను పెంపొందించుకోవాల్సివుంటుంది. వస్తుసామగ్రిని ప్రోదిచేసుకోవాల్సివుంటుంది. ఇవి లేకపోతే సామాన్యపరిస్థితులలో జీవిస్తు ఏదోవిధంగా రోజులు గడప వలసి ఉంటుంది. కష్టాలతో పోరాడుతూ, ఆపదలను తొలగించుకుంటూ మరియు దారిని నిరోధిస్తూ ఎదురౌతున్న అవరోధాల నన్నింటిని ఏదోవిధంగా ప్రక్కకి నెట్టివేసుకోవడానికి సముచితమైన సాహసము, శౌర్యము, ఊహ-అవగాహనలు ఉపయోగించవల్సి వుంటుంది. అనేక సమస్యలు మరియు భయంకరమైన కష్టాలు, ఇబ్బందులతోకూడిన పరిస్థితులు రాబోయేరోజులలో వుంటూనేవుంటాయి. ఎవరైతే కష్టాలను

తొలగించుకొనగలుగుతారో, ప్రగతిపథాన ముందుకు సాగేటందుకు కావల్సిన సాధనములను సమకూర్చుకుంటారో వారినే ప్రతిభావంతులు అంటారు.

నిత్యజీవిత వికాసక్రమములోను మరియు అడ్డంకులను తొలగించుకొనుటకు కూడ ప్రతిభ నిరంతరము అవసరమౌతుంది. ఎవరైతే ముందుకు సాగుతూ, ఎదిగారో వారు ఈ రెండు పనులను చేయవల్సివుంటుంది. సమృద్ధివైపుకు ఎదగటానికి కావల్సిన తెలివితేటలు మరియు క్లిష్ట పరిస్థితులతో పోరాడే ధైర్యము - రెండు లేకుండా వున్నతమైన జీవితము జీవించడము అసంభవము. సాముదాయిక, సార్వజనికక్షేత్రములో సువ్యవస్థను ఏర్పాటుచేయుటకు మరింత ఎక్కువ **ప్రఖరత** కావాలి. ఈ పరిధిని ఇంకా పెంచినప్పుడు ఆ విశాల క్షేత్రమునకు అవసరాలు మరియు చిక్కుముడుల ఇంకా ఎక్కువగా వుంటాయి.

మనుష్యులయొక్క ఆకారము-నడవడికలు ఒకేవిధంగావుంటాయి; అయితే వారి స్థాయిల్లో అత్యంత ఎక్కువ భిన్నతలు వుంటాయి. **నిమ్నస్థాయి మనుష్యులు పరావలంబులుగా వుంటారు.** వారు కళ్లుమూసుకుని ఇతరుల వెనకాతల వెడుతూవుంటారు. ఔచిత్యము ఎక్కడున్నది, అని తెలుసుకునే ఇంగితజ్ఞానము వీరిలో అతి స్వల్పముగా వుంటుంది. వారు వస్తుసామగ్రికొరకు, మార్గదర్శనము కొరకు యితరులమీదే ఆధారపడి జీవిస్తారు. చివరకు జీవితానికి అవసరమైన సాధనాలనుకూడ వారు తమకితాము స్వతంత్రముగా ఏర్పాటు



చేసుకోలేరు. వారి ఉన్నతి-పతనములకు ఇతరులే కారణమవుతారు. ఈవిధమైన పరాన్నభుక్కుల వర్గము మానవులలో అధికంగా ఉన్నారు. అనుకరించుట-ఆశ్రయించుట వారి స్వభావముయొక్క అంగములై వుంటాయి. వారు స్వయంగా నిర్ధారణ అరుదుగా మాత్రమే చేసుకోగలరు. ఇది హీనవర్గము. సంపదవున్నప్పటికికూడ వీరిని దీనులని చెప్పవల్సివుంటుంది.

**రెండవ వర్గమువారు తెలివైనవారైనప్పటికి సంకీర్ణస్వార్ధపరతతో నిండి ఉంటారు.** యోగ్యత మరియు తత్పరత లాంటి మంచి గుణాలు వున్నప్పటికీ వాటిని వీరు కేవలము లోభ-మోహ-అహంకారముల పూర్తికొరకు మాత్రమే వినియోగిస్తువుంటారు. తన స్వార్థమే నెరవేరాలి అనేదే వీరి ఏకైక లక్ష్యము. ఆదర్శములు వారిని ప్రభావితము చేయలేవు. హీనత్వము మరియు పిఱికిదనముల ఒత్తిడివలన వారు పుణ్యపరమార్థములగురించిన మాటనే ఆలోచించలేరు. సమయము దొరికితే అనుచితమైన పనులను చేయడానికి కూడ వెనుకాడరు. ప్రాముఖ్యత లభించనప్పుడు వారు అనర్థాలనుకూడ చేస్తారు. గానుగెద్దులాంటి స్వకేంద్రిత జీవితాన్నే జీవిస్తూవుంటారు. బుద్ధిమంతులు మరియు ధనవంతులైనప్పటికికూడ వీరిని సాధారణ జీవితము గడిపే 'ప్రజాజనులు' మాత్రమే. మీరు జీవితమును గడిపెస్తారు కాని శ్రేయ సన్మానము లాంటి మాన వోచిత ఉపలబ్ధులు పొందరు. ఏదోవిధంగా జీవించినప్పటికి శ్రేయసమ్మానములవంటి మానవోచిత ఉపలబ్ధుల విషయములో వీరికి ఏవిధమైన

సంబంధము వుండదు. వారు జనసంఖ్యయొక్క ఒక భాగముగా ఉంటారు. అయినప్పటికి వారు దీనులవలె - హీనుల వలె పరావలంబులు లేదా ఇతరులకు భారము కారు. వ్యక్తిత్వదృష్టితో చూస్తే, వారు అవిటివారు, వికసించని మరియు అసహాయులైన వారి లెక్కలోకి రారు. కనీసము వారి బరువును వారే మోసుకోగలరు.

**మూడోవర్గము - ప్రతిభాశీలురది.** వారు భౌతికక్షేత్రములో కార్యరతులైవుండి అనేక వ్యవస్థలను ఏర్పాటుచేస్తారు. అనుశాసనములో వుంటూ అనుబంధాలతో బంధించబడి వుంటారు. తమ నావను తామే స్వయంగా నడుపుకుంటూ, అందులో ఇతరులనేకమందిని కూర్చుండబెట్టుకుని వారిని కూడ దాటిస్తారు. గొప్పగొప్ప ప్రణాళికలనువేస్తూ వాటిని నిర్వహిస్తారు. కర్మాగారాల వ్యవస్థాపకులు, శాసనాధ్యక్షులు ఇలాంటి విశేషమైన గుణసంపదనే కలిగివుంటారు. ఎవరైతే గొప్ప విజయములను పొందారో, లాభాలను హస్తగతము చేసుకున్నారో, పోటీలను జయించి నిలబడ్డారో వారిలో ఇటువంటి మౌళికమైన ఊహ-అవగాహనే వుంటుంది. వ్యావహారిక భాషలో వారే ప్రతిభావంతులుగా చెప్పబడతారు. తమ వర్గానికి నేతృత్వమునుకూడ వారే వహిస్తారు. చిక్కుముడులను పరిష్కరించుకుంటూ విజయపథాన్ని అధిరోహిస్తారు. శత్రువులు, మిత్రులు అందరు వారిని సామర్థ్యాన్ని అంగీకరిస్తారు. ఎడారిలో ఉద్యానవనమును పెంచడం లాంటి చమత్కారముకూడ



వారిద్వారానే సాధించబడుతుంది. భౌతికాభివృద్ధియొక్క విశేష కీర్తి వారికివ్వడములో అతిశయోక్తి యేమి లేదు. ఊహ-అవగాహనలతో నిండిన వ్యక్తులకి ఒకేసారి అనేక రంగాలమీద దృష్టినిలపగల సామర్థ్యంకూడ వుంటుంది. సమయము అందరికి పరిమితముగానే ఉంటుంది. కొంతమంది అదే సమయాన్ని దైనిక కార్యాలు నిర్వర్తించడంలో గడిపేస్తారు. కానీ కొంతమంది అదే సమయాన్ని ఒకే శరీరము-మస్తిష్కముతో పడుగుపేకల వలె అల్లుకుపోయి వున్న వివిధ ప్రణాలికలు వేస్తూ సమస్యలకు పరిష్కారము చూపిస్తారు. సాఫల్యము మరియు ప్రశంస వారి ముందు-వెనుకలలో తిరుగుతూవుంటాయి. మనయొక్క క్షేత్రం, సముదాయం లేక దేశముయొక్క ప్రగతి ఇటువంటి సువ్యవస్థిత ప్రతిభావంతులమీదే ఆధారపడివుంటుంది.

**అన్నింటికంటే పై తరగతి దేవమానవులది.** వారే మహా పురుషులని కూడ చెప్పబడతారు. ప్రతిభ వారిలో సంపూర్ణంగా నిండివుంటుంది. అయినప్పటికిని వారు దానిని ఉపయోగించు విధానము ఆత్మపరిష్కారము మొదలుకొని లోకకళ్యాణమువరకు గల అనేక ఉచ్చస్తరీయ ప్రయోజనాలకొరకు వినియోగిస్తారు. సొంత అవసరాలు, సొంత కోరికలు తగ్గించుకుంటారు; తద్వారా మిగిలిన శక్తిభాండారాన్ని వారు పరమార్థ ప్రయోజనములకొరకు వినియోగిస్తారు. సమాజముయొక్క ఉన్నతి మరియు కాలానుగుణ్యంగా వచ్చే సమస్యలకు సమాధానాల నిచ్చి, పరిష్కరించగలిగే కీర్తి వారికే లభిస్తుంది. ఎవరైతే తమ కార్యక్షేత్రాన్ని

నందనవనంగా పరిమళింపజేస్తారో వారే దేశముయొక్క నిజమైన సంపదగా భావింపబడతారు. వారు ఎక్కడైతే మేఘములవలె వర్షిస్తారో అక్కడే ముఖమల్ లాంటి పచ్చ తివాచీని నేల మీద పఱుస్తారు. వారు వసంతము వలె అవతరిస్తారు. తమ ప్రభావంవలన చెట్లను- మొక్కలను సుగంధభరితముగాను, పుష్పములలో సుగంధమును నింపివేస్తారు. వాతావరణంలో ఎలాంటి ఉత్సాహమును నింపుతారంటే కోయిలలు కూస్తాయి, తుమ్మెదలు ఝుంకారము చేస్తాయి, నెమళ్ళు నాట్యమాడుతాయి.

గొప్ప శక్తికేంద్రములే పెద్ద పనులను పూర్తిచేయగలవు. ఊబిలో ఇరుక్కున్న ఏనుగును బలమైన ఏనుగుమాత్రమే బయటకు లాగగలదు. పట్టాలుతప్పిన రేలు ఇంజనను సమర్థవంతమైన క్రేన్‌మాత్రమే యథాస్థానంలో వుంచగలదు. ఉప్పొంగుతున్న సముద్రంలో నావ నడవగల్గటము సాహసవంతుడైన నావికుడికే సాధ్యపడుతుంది. సమాజము మరియు ప్రపంచము నందలి పెద్దపెద్ద సమస్యలను పరిష్కరించుటలో ఇటువంటి వరిష్ఠ ప్రతిభావంతుల అవసరమే ఏర్పడుతుంది. వంతెనలు, ఆనకట్టలు, భవనాలు, కోటలు లాంటి నిర్మాణంలో మూర్ధన్య ఇంజనీర్ల అవసరము వుంటుంది. క్లిష్టమైన తగాదాలను, సమస్యలను పరిష్కరించడము మేధావులకే సాధ్యపడుతుంది. ప్రతిభలు వాస్తవానికి ఎలాంటి సంపదలంటే; వానిద్వారా కేవలము ప్రతిభాశాలిమాత్రమే స్వకీర్తిని ఆర్జించుకోవడమేకాక; తన క్షేత్రములోను, సమూహంలోను



మరియు దేశముయొక్క అతి విషమసమస్యలుగా కనిపించేవాటినికూడ పరిష్కరించడంలో సఫలీకృతుడౌతాడు. ఈ కారణంగానే భావావేశం గలిగిన ఇలాంటి జనులను దేవదూతలు అనికూడ చెప్పవచ్చు.

వివత్కర సమయంలో ఇలాంటి ఉచ్చస్తరీయ ప్రతిభావంతుల అవసరమే ఉన్నది. వారిని వెతుకుట, వెలికితీయుట మరియు కొనుక్కోవడము ఉపయోగించు కోవడము జరుగుతుంది. ప్రపంచ చరిత్రలో ఇలాంటి మహామానవుల కీర్తిగాథలు స్వర్ణాక్షరాలతో లిఖించబడినవి దొరుకుతాయి. ప్రపంచములో అనేక సౌభాగ్యములకన్నా, సౌందర్యములకన్నా అత్యధికముగా ప్రకాశించేది మూర్ధన్య మహాప్రాణులయొక్క వ్యక్తిత్వములే. వారు తమ యశోగాథల వలన అసంఖ్యాకులను అనంతకాలంవరకు మార్గదర్శనము చేస్తూవుంటారు. స్వర్గము, ముక్తి, సిద్ధులు మొదలైన పేర్లతో ఆధ్యాత్మికముగా ఏ గొప్ప ఉపలబ్ధులనుగురించి ఆలంకారికముగా వర్ణన చేయబడినదో దానియొక్క సారము మొత్తము నిజానికి ఇలాంటి మహామనీషిలకు కరతలామలకమై వుంటుంది. సాధారణవ్యక్తులు పూజ-పారాయణల ఆధారంగా ఏదో కొంత లభిస్తుంది అని ఆశిస్తారు. కాని మనస్వి, తేజస్వి మరియు వర్చస్వంతులైన వారు కర్మయోగ నిరంతర సాధనయందు నిమగ్నులైవుంటు వారి వ్యక్తిత్వములను ప్రామాణికవగా, కర్తృత్వమును ఊర్జయొక్క ఉద్గమకేంద్రముగా

సిద్ధింపజేసుకుంటారు.

వర్తమానకాలము ప్రపంచ చరిత్రలో అద్భుతము మరియు అభూతపూర్వస్థాయికి చెందినది. ఇందులో ఒక వైపు మహావినాశనమును కలిగించే ప్రళయకాల తూఫాను తన తీవ్రతను పరిచయము చేస్తుంది. రెండవవైపు సత్యయుగపునర్నిర్మాణ ఉత్సాహము ఉరుకులు పెట్టుతోంది. వినాశము మరియు వికాసము ఇవి రెండు ఒకదానికొకటి విరోధులు. అయినప్పటికికూడ అవి ఒకే సమయంలో తమతమ దిశలలో పయనించుట సంభవము. ఈరోజులలో ఆకాశంలో దట్టమైన అంధకారరాజ్యమున్నది; అయినప్పటికి రెండవవైపు బ్రాహ్మీముహూర్తపు కాంతి, తూర్పుదిశనుండి ఉదయిస్తూ కనబడుతున్నది. ఈ రెండింటి సమన్వయము చూస్తుంటే మన సమయము యుగసంధి సమయము అని అంగీకరించాలి. ఇలాంటి సమయాలలో ప్రఖర ప్రాణవంతులే తమ యొక్క పాత్రను సరిగ్గా నిర్వహించవల్సివుంటుంది.

త్రేతాయుగంలో ఒకవైపు రావణాసురుడి యొక్క రాక్షసకృత్యములు వ్యాపించి వుండగా, రెండవవైపు రామరాజ్యవాసులు తమ ప్రయత్న పురుషార్థములతో సత్యయుగపునరాగమనము కొరకు ప్రబల పురుషార్థము చెపట్టారు. ఈ విచిత్రతను చూసి సామాన్య జనులు భయభీతులైయ్యారు. రామునితో కలిసి యుద్ధము చేయుటకు ఆరోజులలో ఒక్కరాజుయొక్క సైన్యంకూడ ముందుకు రాలేదు.



అయినప్పటికి హనుమంతుడు, అంగదుల నాయకత్వంలో వానరుల, ఎలుగుబంట్ల సమూహము అరచేతిలో ప్రాణాలుపెట్టుకుని ముందుకువచ్చి సముద్రముమీద వంతెనను నిర్మించుట, పర్వతాన్ని పెకలించుట, లంకను ధ్వంసము చేయుటలో సమర్థులైనారు. రాముడు వారి సహయోగాన్ని భావావేశముతో గొప్పగా ప్రశంసించాడు. ఇలా సహాయం చేసినవారిలో గ్రద్దలు, ఉడుతలు, పడవసరంగులు, శబరి లాంటి అతి స్వల్ప సామర్థ్యము కలవారి ఎల్లప్పుడు పొగడదగినటువంటి సహయోగమే ముఖ్య పాత్ర వహించింది. మహాభారత సమయంలోకూడ ఇలాంటి ఆపదసమయము వచ్చింది. ఒకవైపు కౌరవుల విశాలసంఖ్య గల సుశిక్షితులైన సమర్థవంతమైన సైన్యము వున్నది. రెండవవైపు పాండవులయొక్క చిన్న శక్తిహీన సముదాయము వున్నది. అయినప్పటికి యుద్ధము జరిగింది. భగవానుడు సారథిగా తన పాత్రను నిర్వహించాడు; అర్జునుడు గాండీవమునుండి బాణములను కురిపించాడు. విజయము శక్తివంతులకి కాక, సత్యమునకు, ధర్మమునకు మరియు నీతికి లభించినది. ఈ ఉదాహరణలలో గోవర్ధనమును ఎత్తుటలో గోపబాలికల సహకారము కూడ కలిసివున్నది. బుద్ధుడి భిక్షుక సముదాయము మరియు గాంధీగారి సత్యాగ్రహ సేన కూడ ఈ తథ్యమును గుర్తుచేస్తుంది. ప్రతిభ నాయకత్వాన్ని నిర్వహిస్తే సహకరించేవారికి లోటువుండదు. ప్రపంచంలోని మూలమూలలనుండి, ప్రతి సమయంలోను ఇటువంటి

చమత్కార సంఘటనల పరంపర కనిపిస్తానేవున్నది. సత్యముయొక్క శక్తి అజేయము అని దీనిద్వారా స్పష్టంగా తెలుస్తున్నది. ఉన్నతస్థాయి ప్రతిభలు ఈ శక్తిని గంగావతరణ లాంటి ప్రయోజనములోను మరియు పరశురాముడి వంటి నాశనము గావించే ప్రయోజనమునకు వుపయోగిస్తూవచ్చారు. ఇటువంటి మహత్తరమైన ఘటనాక్రమములు సాధనాలద్వారా గాక, మూర్ధన్యులైన ప్రతిభావంతులే మహామహా సమస్యలకు సమాధానము వెదుకుటలో ఎల్లప్పుడు ప్రముఖపాత్ర వహించారు.

చాణక్యుడు చంద్రగుప్తుని ప్రతిభను గుర్తించాడు. అతడికి అతని సామర్థ్యమును తెలియపరచాడు. మరియు కొంత పురుష ప్రయత్నము చేసి చూపించమని ముందుకు తోశాడు. అప్పుడు అసమంజసమైన చిక్కుల్లో ఇరుక్కున్న నగణ్యుడైన వ్యక్తి అసామాన్య కార్యమును చేసిచూపించుటలో సమర్థుడైనాడు. ప్రాణనాథమహాప్రభువు వీరఛత్రసాల్ వంటి ప్రతిభావంతుడిని గుర్తించి అతనికి ఉత్తరభారతదేశంలోని ఆక్రమణదారులనుండి భారతీయ సంస్కృతిని రక్షించేందుకు శక్తిని, సాహసమును ప్రసాదించాడు. నరేంద్రుడు అనే పేరు గల యువకుడిలో దాగివున్న ప్రతిభను శ్రీరామకృష్ణపరమహంస గుర్తించి తన శక్తిలోని కొంతభాగాన్ని ఇచ్చి ప్రపంచమునకు వివేకానందుని లాంటి ఒక మహామానవుడిని అందించాడు. అవసరమైనప్పుడు పరోక్ష చేతన సమస్యల నివారణ నిమిత్తము ప్రతిభావంతులనే వెతుక్కుంటుంది.



ఈరోజులలో వ్యక్తిగత సమస్యలయొక్క ప్రాబల్యము తక్కువ ఒత్తిడినేమి కలిగించుటలేదు. ఆర్థిక, సామాజిక, మానసిక క్షేత్రాలలో ఆవరించియున్న భయంకర పరిస్థితులు సామాన్యమానవుడిని శాంతిమయ జీవితాన్ని గడిపే అవకాశమును కలిగించడములేదు. ఇంతకంటె ఎక్కువగా సార్వజనిక సమస్యలున్నాయి. ప్రపంచము ముందు ఎన్నో సవాళ్ళున్నాయి. పెరుగుతున్న దారిద్ర్యము, నిరుద్యోగము, రోగాలు, కాలుష్యము, పెరిగిపోతున్న జనాభా, పరమాణు వికిరణము, పెరుగుతున్న యుద్ధోన్మాదపు ఒత్తిడిలు అంతరిక్షక్షేత్రంలో తోకచుక్కల వలె తమ భయంకర రూపమును ప్రదర్శిస్తున్నాయి. హిమప్రళయము, జలప్రళయము, దుర్భిక్షము, భూకంపములు మొదలగువాటి ద్వారా ప్రకృతి తన ప్రకోపమును చూపిస్తోంది. మానవుని యొక్క బౌద్ధికభ్రష్టత మరియు వ్యవహారంలో వున్న దుష్టత వలన అతనుకూడ తక్కువ అప్రసన్నంగా యేమి లేడు. భవిష్యవక్తలు ఈరోజులలో సంభవిస్తున్న వినాశకారీ విభీషికలగురించి అనేక స్థాయిలలో తెలియపరచారు. చూడబోతే రాబోయేరోజులలో మహావినాశనము జరుగబోతున్నదా అనిపిస్తోంది

రెండవపక్షముకూడ వున్నది. 21 వ శతాబ్దము లో సత్యయుగపునరాగమనపు సుఖదసంభావన. ఈ రెండు సంభావనలలో మానవునియొక్క పాత్ర చాలా ప్రముఖమైనది. ఈ పనిని మూర్ధన్య ప్రతిభలే పూర్తిచేయగలవు. ఈశ్వరుడు ధర్మంయొక్క సంరక్షణ మరియు అధర్మముయొక్క వినాశము

అను పనులను చేస్తువుంటాడు. **జాలువారుతున్న అదృశ్య ప్రేరణను శరీరధారి అయిన మహామానవులే గ్రహించగలరు. నేడు అలాంటి వారే వెదకబడుతున్నారు. వారికొరకు వ్యాకులపాటుతో వెతకడం జరుగుతున్నది.** దీనులు, హీనులు మరియు తిండి-సంతానోత్పత్తిలో నిమగ్నమైన అసంఖ్యాకమైన ప్రజాసముహము నలువైపులా వ్యాపించియున్నది. కానీ వారు తమ భారముతో అణిగిపోయి వున్నారు. తమ శవాలను తామే మోసుకుంటున్నారు. యుగపరివర్తన లాంటి సృజన మరియు ధ్వంసము వంటి గొప్ప ప్రయోజనాలను పూర్తిచేయుటకొరకు ప్రాణవంతుల అవసరమున్నది. ఈ ఉప్పు సముద్రంలో దూకి లోతులకు వెళ్ళగలిగే వారే మణిమాణిక్యములను బయటకు తీయగలరు

## 2. వినూత్నదిశలో ఉప్పొంగుతున్న విశిష్టత

పాలలో వెన్న కలిసివుంటుంది. అయితే దాన్ని వేఱుచేయుటకొరకు కాచుట, చిలుకుట లాంటి అనేక పనులు చేయవల్సివుంటుంది. ఎందువల్లనంటే సముద్రమంథన లాంటి యుగసంధి పర్వములో తమ మహత్తరమైన భూమికను నిర్వహించడానికి ప్రాణవంతులైన ప్రతిభాశాలురు అవసరము ఈనాడు ఎక్కువగా వున్నది. ఎందుకంటే హానికరమైన అనర్థమునుండి మానవత్వపు గౌరవమును నాశనమవకుండా రక్షించడానికిది గంగావతరణ సమయాన మనస్వీభగీరథుని ద్వారా



సుసంపన్నమైన పురుషార్థములాంటిదాన్నే ఈనాడు ఉజ్జ్వల భవిష్య సంరచనలోకూడా ప్రదర్శించాలి.

**ఈ రోజులలో ఈ వెదుకులాట కార్యక్రమమే పెద్ద పని.** సీతను వెతికి తిరిగి తీసుకురావడానికి ఆనాడు వానరసముదాయము విశేషమైన ప్రయత్నాలు చేసింది. సముద్రమంథనముకూడ ఈవిధమైన వెదికే ప్రయత్నముయొక్క చరిత్రే. లోతైన సముద్రంలోకి మునిగి ముత్యాలు, మణులు వెదకబడతాయి. బొగ్గుగనులలో వెదికినప్పుడే వజ్రములు వెలికివస్తాయి. భూమిని త్రవ్వగా త్రవ్వగా లోహాలు బయటపడతాయి. దట్టమైన అడవిప్రాంతంలోనే దివ్యమైన ఔషధాలను వెదకవల్సివున్నది. వైజ్ఞానికులు ప్రకృతి రహస్యాలను వెదకడం అనే పనినే చేస్తున్నారు అస్తిమాంసములున్న యీ శరీరములో దైవత్వము సాధనద్వారా లోతైన పరిశోధన చేసినపుడే ఉదయిస్తుంది. ఈరోజులలో మహాప్రాణులకొరకు ఈ కారణంగానే తీవ్రంగా వెదకడం జరుగుతున్నది. వారు లేకుండా యుగసంధి యొక్క మహాప్రయోజనము పూర్తికానేకాదు. కాలానుగుణ్యముగా ఈనాడు ఎదురవుతున్న క్షేత్రీయ సమస్యల పరిష్కారము వాతావరణము మారితే తప్ప సంభవము కాదు. ప్రపంచములో సామీప్యత పెరగడంవలన చిక్కుముడులు వ్యక్తిగతమైనవేకాక, సామూహికమైనవిగా వున్నాయి. దానినుండి ఇచ్చిపుచ్చుకునే ప్రక్రియద్వారానే విముక్తుడౌతాడు. మనహూచీరోగం వల్ల వుత్పన్నమైన కురుపులకు ఎక్కడ ఎక్కడ కట్లు కట్టగలరు?

రక్తమును శుభ్రపరచే ప్రక్రియ ద్వారానే పూర్తి ఉపచారము చేయగలరు.

ప్రస్తుతము ఆలోచనలు మరియు ఆచరణలలో ఎంత ఎక్కువగా వికృతులు సమావేశమైనాయంటే అవి ఎప్పటికి వివేకము మరియు ఔచిత్యములకు ప్రతికూలమైనవే. అనారోగ్యము, ఉద్విగ్నత, ఆక్రామకత, నిష్ఠురత్వము, స్వార్థము, సంకీర్ణత, ఉద్ధండత ఇవన్నీ పెద్దవారిలో, చిన్నవారిలో వారికి తగినవిధంగానే వ్యాపించివున్నాయి. మానవత్వపు మర్యాదలను - విడువదగిన ప్రతిబంధతలను పూర్తిగా మరిచినట్లు తోచుచున్నది. ఫలితంగా వ్యక్తి అనేక ఇబ్బందులను మరియు సమాజము చిత్రవిచిత్ర సమస్యలను ఎదుర్కొనవల్సివస్తున్నది. ఎవ్వరూ సుఖంగా వున్నట్లు కనబడటంలేదు, సంతృప్తిగా లేదు. (అభావము లేక) లేమి మరియు అధికజనాభా క్రొత్తక్రొత్త ఆపదలను తెచ్చిపెడుతున్నది. ప్రతివొక్కరు భయంతో అనుమానాలతో క్షోభపడుతున్నట్లు కనిపిస్తున్నారు.

వీటన్నింటినుండి బయటపడటానికి ఒక విస్తృతమైన సైన్యాన్ని మోహరించవల్సివుంటుంది. సామాన్యప్రజలు తమ సొంత అవసరాలకు సమస్యలకే సమాధానాన్ని పొందలేకపోతున్నారు; అలాంటప్పుడు అన్నిరంగములలోను అంతటా వ్యాపించియున్న ఆపదలతో పోరాడుట కెలా సాధ్యమౌతుంది? ఇంత కష్టమైన పనిని పూర్తిచేయుటకు విశిష్టతగల ప్రతిభావంతులే కావలెను. పెద్దపెద్ద యుద్ధములను



గెలువడము శ్రేష్ఠమైన సైన్యాధిపతుల ద్వారా ఏర్పాటుచేయబడిన రణనీతి మరియు ఊహ-అవగాహన ఆధారంగానే సంభవమౌతుంది. ఇదే విషయము నవసృజన కి కూడా వర్తిస్తుంది. తాజ్‌మహల్ వంటి భవనాన్ని నిర్మించడానికి, చైనాగోడను నిలబెట్టడానికి, హౌరావంతెన నిర్మాణము లాంటి మహాపురుషార్థముకు వరిష్ఠులైన వ్యక్తుల వాస్తవిక పరిస్థితులను అర్థము చేసుకొని అందరినీ కూడ కలిసి పని చేసే సిద్ధాంతమువల్లనే విజయవంతమౌతాయి. వాటికొరకు అవసరమైన సాధనాలను సహకారాన్ని అందించడము నవ్వులాట కాదు. గొప్ప ప్రతిభావంతులే గొప్పగొప్ప ప్రణాళికలు వేయగలరు. వారే అతి పెద్ద బాధ్యతను నెత్తికెత్తుకోగలరు. చిన్నవారు వారికి సహకరించడముమాత్రమే చేయగలరు. విజయమువలన ఆనందము - అపజయము వలన విషాదము ప్రకటీకరించే శక్తిమాత్రమే వారిలో ఉంటుంది.

ఈరోజులలో ప్రముఖమైన పనులు రెండున్నాయి. ఆపదలను ఎదుర్కొనుట-వాటిని తొలగించుట, దానితోపాటు నూతన నిర్మాణముకొరకు ఎలాంటి పునాదిఱాయి వేయాలంటే దానివలన రాబోయేరోజులలో సంపన్నత, బుద్ధిబలము, నేర్పరితనము మరియు సామర్థ్యము యొక్క సువాసనలు వెదజల్లబడాలి. 21 వ శతాబ్దమును దూరదృష్టిగలవారు సర్వతోముఖమైన ప్రగతితో నిండియున్నట్లు సంపూర్ణంగా భావిస్తున్నారు ఆకాలంలో సత్యయుగము తిరిగి వస్తుందనే

విశ్వాసమును కలిగియున్నారు. ఈ నమ్మకానికి అనేక కారణములు కూడ ఉన్నాయి. వాటిలో ఒక కారణము - ఈరోజులలో సమర్థులైన ప్రతిభావంతుల సృజన, వారిని బల పరచుట, వారి సామర్థ్యమును ప్రఖరము చేయుట తీవ్ర గతి లో జరుగుతున్నది. అదృశ్యశక్తి హస్తమే ఒకవేళ ఇందులో వుండివుండవచ్చునేమో? ఈ శక్తియే ప్రతివొక్క సమయంలోను, అవసరకాలంలోను చెదరిపోతున్న సమతాస్థితిని చక్కదిద్దటానికి తన వర్చస్సును ప్రకటీకరిస్తూ వస్తున్నది తేజోవంతమైన ప్రతిభాసంపన్నులే భౌతిక సమృద్ధిని పెంచడానికి, ప్రగతియొక్క వాతావరణమును ఉత్పన్నము చేయడానికి, చీకటిలో నిండివున్న వర్తమానమును ఉజ్జ్వల భవిష్యత్తుగా మార్చే కీర్తిని సంపాదించినారని చెప్పనవసరంలేదు. ఇలాంటివారినే ఏ దేశానికైనా, సమాజమునకైనా మరియు యుగానికైనా వాస్తవిక సంపదలుగా భావిస్తారు. వారే ఉదయించే వాతావరణంలో వికసించి, పల్లవిస్తారని స్పష్టంగా తెలియుచున్నది. వర్షాలలో పచ్చదనము, మరియు వసంతఋతువులో అత్యంత సౌందర్యము ప్రకటీకరింపబడుతుంది. ప్రతిభలు అనాయాసంగా వర్షించవు. అవి మొలకెత్తే విత్తనాలలాగ పైకి చీల్చుకొని రావు. వాటిని ప్రయత్నపూర్వకంగా వెదకాలి, పైకితేవాలి, సానబెట్టాలి. దీనికొరకు అవసరమైన మరియు ఉపయుక్తమైన వాతావరణమును సృష్టించుకోవాలి.

ఈరోజులలో ఇలాంటి పరిస్థితులె ఉన్నాయి.



అసంతులనమును సంతులనముగా మార్చడానికి మహాకాలుడు ఒక పెద్ద ప్రణాళికను తయారుచేస్తున్నాడు. దానికి రూపునివ్వడానికి రెండు చిన్న, కానీ అతి మహత్వపూర్ణమైన కార్యక్రమాలు మన ముందున్నవి. **ఒకటి - ఆదర్శవంతులైన సహాయకులలో ఉత్సాహము కలగ చేయుట,** పరిసరాలన్నీ ఒకే సూత్రంలో కలుపుట. దానితోపాటు నియమంగా కొంత సృజనాత్మకమైన గతివిధులను ప్రారంభించుట. సద్విచారములను సత్కార్యములుగా మార్చగలిగే పరిస్థితులను తయారుచేయుట. **రెండవ పని - అనీతిని నిరోధించే ఒక సమూహము ఏర్పాటుచేయుట.** దానిని ఒక చిన్న ప్రయత్నంగా ప్రారంభించి విశాలంగా విస్తృతపర్చాలి. ఒక చిన్న నిప్పురవ్వ దావానలంగా మారుతుంది. ఒక చిన్న విత్తనము వృక్షముగా మారుతుంది. ధ్వంసము మరియు సృజన రెండు ఒకే క్రమంలో వుంటాయి. ఒక అడుగు మంచితనము యొక్క సృజన; రెండవ అడుగు అవినీతిని అణిచివేయుట. సత్ప్రవృత్తుల సంవర్ధన మరియు దుష్ప్రవృత్తుల ఉన్మూలన అనే రెండిటిని ; రెండువైపులా పదునుగల కత్తి వలె ఉపయోగిస్తూ పరిస్థితులను నిర్మించాలి ఇలా ఒక అడుగు తర్వాత ఇంకొక అడుగు ముందుకు వేస్తే నూతనయుగపు అవతరణ సంభవమౌతుంది. ప్రగతిని సాధించ గలము. దీనిద్వారానే ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క సర్వతోముఖీప్రగతి మరియు శాశ్వత శాంతి అనే లక్ష్యము చేరుకొనవచ్చును. ఈ స్థితిని చేరుకున్నప్పుడు 'సత్యమేవ జయతే' అనే ఉద్ఘోష ప్రచండ ప్రయత్నముల మార్గమును సుగమముచేస్తూ తన వాస్తవికతను

నిరూపించుకుంటుంది.

ఈ మహాజాగరణ వల్లనే ప్రతిభల యొక్క మూర్ఛస్థితి తొలగింపబడుతుంది. వారు వోళ్ళు విరుచుకొని సుదీర్ఘమత్తును వదలించుకుని ప్రతినిత్యము సూర్యుని ఊర్జనుండి ప్రేరణ పొంది కార్యక్షేత్రంలో తమ పౌరుషమును చూపిస్తూ దృష్టిగోచరమౌతారు. ఈ భవితవ్యతను మనమందరము ఈ కన్నులతోనే, మనకు దగ్గరలోనే రూపుదాల్చడము చూస్తాము.

ప్రయత్నపూర్వకంగా గనులనుండి వజ్రాలను వెదికి తీయవచ్చునుకాని, వాటిని మెఱిసేటట్లు, అతివిలువైన విగా మరియు హారములో శోభాయమాన స్థానంలో వుండేటట్లు చేయడానికి వాటిని సానబెట్టుట అనివార్యమైన రూపంలో అవసరమైవున్నది. ధాతువులు అనేకసార్లు అగ్నిసంస్కారము వలననే సంజీవనీ లాంటి మందురూపంలో మార్పుచెందుతాయి. వస్తాదు వ్యాయామశాలలో అభ్యాసము చేసినతర్వాతనే మల్లయుద్ధంలో విజయమును వరిస్తాడు. కళాకారులు, శిల్పులు తమ విషయంలో ప్రావీణ్యము సంపాదించుటకు దీర్ఘకాలము అభ్యాసము చేస్తారు. ప్రతిభావంతుల ప్రశిక్షణ-పరివర్ధనము, ఆదర్శవాదగతివిధులతో ఉచ్చస్థాయి భూమికను పోషించుట వల్లనే సంభవమవుతుంది. ఆ సత్యానికి అనురూపంగా ఎక్కడైతే ప్రతిభలు వెదకబడుతున్నాయో, అక్కడే వాటి ప్రఖరతను వెలికితీయడానికి ఇటువంటి పనులలో లీనమై చేస్తూవుండటము వలన ఓజస్సు, తేజస్సు, వర్చస్సు జాజ్వల్యమానంగా ప్రకాశిస్తాయి.



సరియగు సమయానికి విశ్వామిత్రుడు దశరథుని పుత్రులను యుగసృజన ప్రయోజనాలకు వారి తేజస్సు ఉప్పొంగేవిధంగా తయారుచేసి యజ్ఞరక్షణా బాధ్యతను, అసురులను వెళ్ళగొట్టే పనిని అప్పగించాడు. హనుమంతుడు, అర్జునుడు లాంటివారికి ఈలాంటి అగ్నిపరీక్షలలో పనిచేయడంవలననే అసాధారణ గౌరవము ఇవ్వబడింది. బయటనుండి ఏ మహానత ఆకాశమునుండి వర్షించదు. పరాక్రమమునుండి తప్పించుకోజూసేవారు కృపణులుగా, ఎదుటివారిని బాధించేవారుగా కేవలము చేతులు నులుపుకుంటూనే వున్నారు.

జన్మాంతరాలనుండి సంచిత సుసంస్కారము గల ప్రతిభలు ఈరోజులలో వెదకి బయటకు తీయబడుచున్నవి. వారు యుగచేతనతో కలుపబడ్డారు. దివ్యసుంగధములను వెదజల్లుతూ తేనెటీగలను ఆకర్షించే పుష్పవనము వలె వీరందరిని నవసృజన సాహిత్యమాధ్యమంగా ఒక సమూహంగా తయారగుటకు ఒప్పించి ఆహ్వానించాము. ప్రజ్ఞాపరివారమును ఈ రూపంలోనే చూడాలి, అర్థము చేసుకోవాలి మరియు విలువ కట్టాలి. ప్రజ్ఞాపరిజనులు యుగసృజన లక్ష్యమును తీసికొని అవతరించిన దివ్యాత్మల సముదాయంగా చెప్పబడతారు. వారు అంతరాత్మకు అమృతము త్రాగించే యుగసాహిత్యమును రసాస్వాదన చేస్తూ, మిషన్ పత్రికలను నియమితరూపములో చదువుతున్నారు. యుగచేతనాభావనలతో నిండిన ప్రేరణను వీలైనంతగా అనుసరిస్తున్నారు. వారు ఇప్పటివరకు ఇచ్చిన సహకారము,

పరమార్థ-పురుషార్థములకు ముక్తకంఠంతో పొగడటం జరుగుచున్నది. కానీ పెద్ద ప్రయోజనాలకి ఇంతమాత్రమే చాలదు. పెరిగే సమయపు కోరిక ననుసరించి అడుగులు పెద్దవిగా ముందుకు వేయవల్సివుంటుంది. పిల్లలు చేసే చిన్నిచిన్ని పనులు అభిభావకులద్వారా ఎంతో గొప్పగా పొగడబడతాయి. కానీ యువకులైనతర్వాతకూడా అవే బాల్యచేష్టలు చేస్తూవుంటే వారు యశస్సును ఎలా పొందగలరు?

ఇక్కడ వరిజనులు అంతకుముందుచేసిన యోగదానమునుగురించి తక్కువచేసి చెప్పడము లేదు. కానీ ఈమాత్రము చాలదు, దీనితో పని జరుగదు. మహాకాలుని నూతన సవాలును స్వీకరించుటకొరకు ఇంతవరకు చేసినదానితో సంతోషిస్తే సరిపోదు. ఈ దీర్ఘమైన యుద్ధము ప్రస్తుత పరిజనుల జీవితకాలమంతా జరుగుతూవుండవచ్చు. 21 వ శతాబ్దము ఆరంభము కావడానికి ఇక 10 సంవత్సరాలే వున్నది. అలనాడు భగీరథుడు భూమిపై గంగావతరణను ఎలా సంభవము చేశాడో ఈ యుగసంధివేళలో మనమందరము ఆ స్థాయిలో తపోసాధనలో సంలగ్నులమవ్వాలి. **మహామానవుల జీవితంలో ఎక్కడా విశ్రాంతి లేదు. వారు నిరంతరము అనవరతముగా శరీరము వదిలేవరకు పనిచేస్తూనేవుంటారు. అయినప్పటికి లక్ష్యమును పూర్తిచేయలేకపోతే జన్మజన్మాంతరాలవరకు నిరంతరము అదే పనిని చేయుటకు సంకల్పబద్ధులైవుంటారు.** ఎవరు తమ ప్రతిభను తీక్షణముగా చేసుకోవాలనుకుంటారో మరియు వ్యక్తిగత -



సామాజికక్షేత్రములలో ఇటువంటి ఉపలబ్ధులే పొందాలనుకుంటారో, ఎవరు తమ జీవితము ప్రేరణాప్రద, అనుకరణీయ, అభినందనీయ మరియు అవిస్మరణీయగా చెప్పబడాలనుకుంటారో వారు ఈ పరంపరనే కొనసాగించవల్సివుంటుంది. తమ పరివారములోని ప్రతిభావంతులను ఉపేక్షించరాదు. వారిని పరావలంబులుగా గాని మరియు నిర్వహణకొరకు జీవించే వారుగా వుండనీయకూడదు.

కమలపుష్పము సామాన్యమైన చెఱువులో ఎదిగినప్పటికి తన గుర్తింపును వేరుగా వుంచుకుంటూ, దూరంనుండి గమనించేవారి మనస్సులో గూడా తన ప్రఫుల్లతతో వారియందు ప్రతిక్రియ ఉత్పన్నము చేస్తుంది. మన స్వరూపము మరియు స్థాయి ఇదేవిధంగా వుండాలి.

## 3. ప్రతిభను పెంచుకునే తథ్యములు, సిద్ధాంతములు

ముళ్ళమధ్య వున్న పువ్వు వలె, తారలమధ్య చందమామవలె, సాధారణజనులతో కలసిపోయినా ప్రతిభాశాలురు వేరుగా మెఱుస్తుంటారు. ఇది జన్మసిద్ధముగా లభించే లాభము కాదు, ఎవరో ఇచ్చిన వరదానమూ కాదు. అదృష్టవశాత్తు లభించే ఆకస్మిక సంయోగ-సుయోగము కాదు. ఇది స్వయముగా సంపాదించుకున్న సంపద. ఈ కార్యములో ఇతరులు సహాయము చేయవచ్చు. కానీ ప్రాధాన్యత తమకుతాము

చేసే ప్రయత్నానికే వుంటుంది.

ధనము వస్తుంది, పోతుంది. రూపము, యౌవనము కూడా సమయానుసారమే. అవి రక్తప్రసరణకు సంబంధించినవి. కిశోరావస్థలో, యౌవనావస్థలో మాత్రమే అందముగా కనిపిస్తారు. తరువాత క్రమేణా తరుగుట మొదలై అవయవములలో మొరటుదనము వస్తుంది, ముఖములో ముడతలుకూడా కనిపిస్తాయి. వ్యవహారమునకు ఎంత అవసరమో అంతవరకే విద్య జ్ఞాపకముంటుంది. మిత్రుల, తోడుగా వున్న సంబంధీకుల, సహాయకుల మనస్సులు మారుతూవుంటాయి. వారియొక్క అంతరంగము ఎల్లప్పుడు ఒకేలా వుండవల్సిన ఆవశ్యకత లేదు. అధికారముకూడా చిరస్థాయిగా వుండదు, సామర్థ్యము తగ్గేకొద్దీ అది వేరొకరి చేతుల్లోకి వెళ్ళిపోతుంది. వయోవృద్ధులకు పనిచేసే సామర్థ్యము, ఉత్పాదక సామర్థ్యము తగ్గిపోతుంది. వయస్సు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి, ఉత్సాహము కూడ తగ్గిపోతాయి. అటువంటి స్థితిలో వారు ప్రణాళికలు వేసి నిర్వహించు శక్తి చాలక అశక్తులవుతారు. ఇవన్ని మరణమును సూచించే లక్షణములు. జీవనీశక్తియొక్క భాండారము మెల్లిమెల్లిగా తగ్గుతుంది. చివరికి ఆగిపోతుంది.

వికాసోన్ముఖ శరీరము రక్తము ఉఱకలు వేస్తున్నప్పుడు, వ్యక్తిత్వము పరిపక్వముగా వున్నరోజులలోనే వుంటుంది. కావాలనుకుంటే కొంతమంది ఈ రోజులను బద్ధకము-నిర్లక్ష్యము, దురాశ-కోరికలతో గడపవచ్చు. కొంతమంది అతివాదము



ఉద్దండతలను చూపిస్తారు. అంటే ఈ శక్తుల, సంభావనల భాండారమును మానవుడు ఒక ఆటవస్తువుగా ఉపయోగించుకుంటాడు. అన్నిరకాల విభూతు(సంపదల)లలో 'ప్రతిభ'ను సర్వశ్రేష్ఠమైనదిగా భావించి దానిని సంపాదించుకొనుటకు ప్రాణములను పణంగాపెట్టి ప్రయత్నము చేసేవారే దివ్యదృష్టి కలవారు. ఎందుకంటే అదే అన్ని స్థితులలో అతనికి తోడుగా వుండి అతనియొక్క, ఇతరులయొక్క చిక్కుముడులను సులభముగా పరిష్కరిస్తుంది. మరియు వారికి జన్మజన్మాంతరముల వరకు తోడుగా వుండి, క్రమముగా అత్యధిక ఉన్నతస్థాయి పరిస్థితులను నిర్మిస్తుంది. దీని ఉపార్జనకొరకు చేయబడే ప్రయత్నములు ప్రశంసనీయమైనవి మరియు స్వర్ణసంపదవలె ఏ బజారునందైనా వినియోగించు కోవచ్చు. భౌతికప్రగతియందు దీని చమత్కారమే కనిపిస్తుంది మరియు ఆదర్శవంతమైన పరమార్థమును సొంతము చేసుకున్నవారికికూడా మహానత దీని సహాయముతోనే పరిష్కృతమై వికసించబడుట చూడవచ్చు.

ప్రతిభను పరిష్కృతము చేసుకొనుటకు కొన్ని మూల సిద్ధాంతాలున్నాయి. ఎవరైతే సమున్నతమైన, సుసంస్కారమైన కీర్తివంతమైన సఫల జీవితము పొందుటకు ఉత్సాహము చూపిస్తారో వారంతా ఈ సిద్ధాంతములను హృదయానికి హత్తుకునేలా అర్థము చేసుకొనుటకు ప్రయత్నించాలి.

**ప్రథమ సిద్ధాంతము లేక ఆధారము సామర్థ్యమునును**

**పెంచుకొనుట.** దానికొరకు నిరంతరము తత్పరతను, తన్మయతను సరిగా వినియోగించాలి. బద్ధకము-నిర్లక్ష్యములనుండి సర్వదా జాగరూకులై చరిస్తూ స్ఫూర్తిమంతులుగా వుండాలి. ప్రతిక్షణమును చాలా విలువైనదిగా గుర్తించి ఆ కాలమును సదుద్దేశ్యములను నెరవేర్చుకొనే ప్రణాళికలను వేసుకొనుటకు వినియోగించాలి. ఇదే 'మహాజాగరణ' అనే మానసికస్థితి. సామాన్యంగా మానవులు అర్ధనిద్రావస్థలో జీవితమును బాధామయముగా గడుపుతారు. కావల్సిన వస్తుసామాగ్రిని సంపాదించుకొనుటలోనే వారు ఆనందమును పొందుతారు. ఈరోజుకంటే రేపును అధికముగా సరిదిద్దుకునే ప్రయత్నములు చేయాలనే భావతరంగములు వీరిలో ఉద్భవించవు. ప్రతిభను ఎక్కువగా ఉపాసించేవారు ఇటువంటి బురదలో చిక్కుకోకుండా తమనుతాము రక్షించుకుంటూ తీక్షణమైన తమ ప్రతిభ(క్షమత)ను అమూల్యసంపదలవలె ఏకత్రితము చేసుకుంటారు. చేతిలో వున్నదానిని శ్రేష్ఠముగా సదుపయోగము చేసుకుంటారు. ఇదే కల్పవృక్షమును తయారుచేయుట, దానిని ఉద్దేశ్యపూర్వకముగా సదుపయోగము వైపు క్రియాన్వితము చేయుట.

**రెండవ చరణము - తమ వ్యక్తిత్వమును అయస్కాంతమువలె ఆకర్షణీయముగా నమ్మకము కలిగించే స్థాయిలో వికసింపజేసుకొనుట.** ఇది మానవత్వము తో పాటు జోడింపబడే ప్రథమగుణము. ఇందుకొరకు తమ నడవడికను ఎంతో జాగరూకతతో, బాధ్యతతో, సౌమ్యతతో కూడినదిగా తయారుచేసుకోవాలి. శరీరము, మనస్సు



స్వచ్ఛతతోపాటు శిష్టాచారములను పాటిస్తూ, వాక్కునందు మాధుర్యమును నింపుకొనుటకూడా ఆవశ్యకము. ఇందుకొరకు తననుతాను నమ్రతతో పరిచయము చేసుకొనుట, ఇతరులను గౌరవించుట కూడా అవసరము. ఇతరుల మంచి గ్రహించి వాటినుండి ప్రేరణ పొందుతు, దానితోపాటే తనలోని తప్పులను వెతుక్కుంటూ వాటిని సరిదిద్దుకొని వాటిని పరిష్కరించుటలో నిమగ్నమవుతారు. **అల్పులైనవారు తమ గొప్పలను చెప్పుకుంటూ ఇతరుల దోషములను లెక్కిస్తూవుంటారు.** ఆ జంఝాటములో ఆతని ఆలోచనలు, తేజస్సు క్షీణించి నశించిపోతాయి.

**ప్రతిభావంతులైనవారు మందస్మితవదనులై వుంటారు.** దీని ఆధారంగానే వారు చాలా తృప్తిగా, ప్రసన్నంగా వున్నారని తెలుసుకోవచ్చు. ఇతరులుకూడా వారికి సహాయపడుతూ తోడుగా వుంటారు. ఇతరులపట్ల కినుక వహించేవారిని చూస్తే దూరము నుండే నమస్కారము పెట్టేయాలనిపిస్తుంది. ఆ నమస్కారము పెట్టేవారు తాముకూడా ఇటువంటి పొరపాటు చేస్తున్నామేమో అని గమనించుకోవాలి. అది అలవాటుగా మారక ముందే తుడిచి వేసే జాగరూకత పెంచుకోవాలి.

**మూడవ చరణము - సువ్యవస్థ.** సాధనముల సమృద్ధివున్నప్పటికి అస్తవ్యస్థస్థితిలో సాఫల్యము పొందలేకపోగా అపహాస్యము పాలవుతారు. ప్రతిభావంతులు క్షణక్షణము తాము చేసే పనిని, వనరులను ఎలా ఉపయోగించుకుంటున్నారో సమీక్షించుకుంటూవుంటారు. ఇంకా దానిని సరిచేయుటకు

ఏమైనా మార్పులు అవసరమైతే సంకోచించకుండా తత్పరతతో పూర్తిచేస్తారు. మొండితనము, బద్ధకము వంటి ఒత్తిడిలకు లొంగరు. ప్రగతిశీలురైనవారు నిరంతరము పరిస్థితులకు అనుగుణముగా తమ రణనీతిని మార్చుకుంటూ త్రోవలో అవసరమైనవాటిని సరిచేసుకుంటూ ముందుకు వెళ్తారు. వ్యవస్థ ఇదేవిధముగా నిర్మించబడుతుంది. ఎవ్వరైతే తమ సమయమును, శ్రమను, సాధనాసామాగ్రిని, ఆలోచనలను, కుటుంబ పరిస్థితులను సరైనవిధముగా వుపయోగించుకుంటారో వారుమాత్రమే సరియైన దిశానిర్దేశము ఇచ్చుటకు సమర్థులుగా చెప్పబడతారు. అంతేకాక వారు ఎటువంటి బాధ్యత నైనా స్వీకరించగలరు. చిన్న-పెద్ద మహత్వాకాంక్షలను తీర్చుకునేముందు వారు తమ వ్యక్తిత్వమును, పరిసరాలను, క్రియాకలాపములను, బుద్ధిని వుపయోగించి వ్యవస్థీకృతము చేయుటలో ఎంత సాఫల్యము పొంది సమున్నతులయ్యారో నిరూపించుకోవాలి.

**నాల్గవది, చివరది అయిన సూత్రము 'అగ్రగమనము-నేతృత్వము'.** ఇవి ఉత్సాహమునకు, సాహసమునకు మరియు ఆత్మవిశ్వాసమునకు ప్రతీకలు. సాధారణముగా మానవులు ఆత్మహీనతతో పీడింపబడుతు ముడుచుకుపోతూ, సంకోచముతో, అనిశ్చయముగా, సాహసహీన మానసికస్థితిలో పడివుంటారు. వారు ఉచిత కార్యములలో అడుగు ముందుకు వేసే సాహసము చేయలేరు. కొంతలోకొంతమంది ఎవరైనా పెద్దవారు వుంటే వారి వెనుక వెళ్ళుటకు సిద్ధపడతారు. వీరు వుచిత నిర్ణయమును



తీసుకొని కూడా ఆ మార్గాన్ని అవలంబించలేకపోతారు. తమ స్థితి ఎందుకూ పనికిరాదని తెలిసినప్పటికి ఆ పరిధిలోంచి ఒక్క అడుగుకూడా ముందుకు వేయరు. ఇటువంటి స్థితిలో తాము విశ్వసించిన నిర్ణయము పట్ల అచంచలశ్రద్ధతో ఎవరి సహాయము, సమర్థన లేకున్నా ఒంటరిగా ముందుకు సాగుటకు సిద్ధపడినవారినే మనస్వీలు అని చెబుతారు. దీనిని పాలను వేడిచేస్తుండగనే పైకి తేలియాడే మీగడ వచ్చే పరిస్థితితో పోల్చవచ్చు.

ప్రతిభావంతులు ఏకాకిగానే ముందుకువెళ్ళి తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. అప్పుడు వారి మనస్వీత సర్వత్రా గుర్తించబడుతుంది. ఎవరికి బాధ్యతల బరువు అధికంగా వుంటుందో వారు ఇటువంటివారికొరకు వెతుకుతూ వారిని అనుకరింపజూస్తారు. ప్రామాణికత నిరుపింపబడగానే ఒకదాన్నిమించిన బరువు బాధ్యతలు అప్పగించబడతాయి. వారు ఏ పనిని చేపట్టారో దానిని సర్వాంగపూర్ణంగా సుసంపన్నము చేసి చూపిస్తారు.

రైలును ఇంజను ఒక్కటే నడుపుతుంది. మరియు తనతోపాటు నిండుగా వున్నరైలుపెట్టెల పొడవైన శృంఖలనుకూడా లాక్కుంటూ నిర్ధారిత లక్ష్యము వైపుకు పట్టాలపై పరిగెడుతుంది. రైలుపెట్టెలతో పోలిస్తే ఇంజనుకు శక్తి చాలా ఎక్కువ. విలువకూడా ఎక్కువగానే ఇవ్వబడుతుంది. ఇది ఇంకేమి కాదు. సాహసవంతమైన వ్యవస్థను నడిపే ఊర్జయొక్క పరిణతిమాత్రమే.

ప్రతిభావంతులు స్వయముగా ఇటువంటి సద్గుణములను ఎక్కువ స్థాయిలో సంపాదిస్తారు. వారు అవతలివారిని ముఖస్తుతి చేస్తూ కూర్చోరు, ఇతరులనుకూడా తమ అయస్కాంతశక్తి ద్వారా కలుపుకుంటూ తమతోపాటే ముందుకు తీసుకువెళ్ళేందుకు తోడ్పడతారు. సఫతలకు ఇదే ముఖ్య సూత్రము.

ప్రతిభ దురుపయోగముకూడ చేయబడవచ్చు. ధనమును, సౌందర్యమును, కుశలతలను భ్రష్టచింతనకు, దుష్ట ఆచరణకు వుపయోగించ వచ్చు . ఆతంకవాదులు, అనాచారులు, విశృంఖల స్వభావము కలవారు ఇలానే చేస్తారు. ఇందుమూలముగా మనకేమి అర్థమైనదంటే దాని ఆధారముతో వారు అటు స్థిరమైన ప్రగతిని సాధించలేరు ఇటు తమదైన అభినందనీయమైన పరంపరను ఇవ్వలేరు. ఇటువంటివారు ఈరోజుకాకపోతే ఱేపైనా ఆత్మయొుక్క ప్రతాడన, లోకతిరస్కారము మొదలు కొని రాజదండనలకు, దైవీప్రకోపానికి గురి అవుతారు. అత్యాశ, అసహ్యము వీరికి నిరంతరము లోపలినుండి, బయటనుండి వర్షిస్తూవుంటాయి.

దూరదృష్టిగలవారు, వివేకవంతులు తమయందు శ్రేష్ఠతను వికసింపజేసుకుని, తమ ఆదర్శవంతమైన కార్యకలాపముల ఆధారముగా ప్రామాణికతను నిరూపించుకుని, విశ్వసనీయవ్యక్తులుగా వుంటారు. ఉచ్చస్తరీయ ఫలితములను ఎవరైతే సాధిస్తారో వారికి అసంఖ్యాకులు సహకరించి, వారిని అనుసరిస్తారు. అందువలన 'ప్రతిభామహాసిద్ధి'ని సాధన చేసేవారు



ఎటువంటి పరిస్థితులు ఎదురైనా కటిక దారిద్ర్యస్థితి వచ్చినా, తాత్కాలిక లాభములను వదులుకోవల్సివచ్చినా అన్నిటికీ సంసిద్ధులుగా వుండి తమ జీవితమును ప్రామాణికత ఆధారంగానే జీవిస్తారు.

ప్రతిభ గురించి, దానికి సంబంధించిన సిద్ధాంతముల గురించి, మనన-చింతన చేస్తూవుంటే అవి హస్తగతముకావు. వాటిని స్వభావములో ఒక అంగముగా మలచుకుంటూ, ఆలోచనలు, చరిత్ర (నడవడిక), వ్యవహారములలో భాగంగా వుండేలా చూసుకోవాలి. ఇది ప్రత్యక్ష ఆచరణ వల్ల తప్ప సంభవముకాదు. క్రియాన్వితము అయ్యేకొద్దీ ఆలోచనలు ప్రౌఢరూపమును దాల్చి ప్రఖరతను సంతరించుకుంటాయి. డైనమో తిరుగుతూవుంటేనే బ్యాటరీ చార్జ్ అవుతుంది. ఆలోచనలు, క్రియ ఈ రెండింటి సమన్వయము ద్వారా వ్యక్తిత్వము తయారవుతుంది. వీటి ఆధారముగానే సాఫల్యక్షేత్రములో అత్యంత గౌరవము ప్రాప్తిస్తుంది. ఇది ఎటువంటి హుండి(ఖజానా) అంటే ఎవరికి కావల్సిన రంగములో దీనిని ఉపయోగించు కోవచ్చు. చాలా **గొప్పకార్యక్రమములు చేసే జన్మతః సిద్ధులను పొందేవారు చాలా అరుదుగా వుంటారు. కానీ ప్రతిఒక్కరు ఇటువంటి సిద్ధులను తమ మనోయోగము మరియు ప్రచండ ప్రయత్నము ఆధారముగా ప్రాప్తింపజేసుకోగలరు.** ప్రపంచానికే ప్రత్యేకంగా కనిపించేవిధంగా గొప్పపనులు ఈవిధమైన వ్యక్తులే చేస్తారు. బహుముఖములుగా సఫలతయొుక్క శ్రేయస్సులు వీరిపై

వర్షిస్తూనే వుంటాయి. ఇటువంటివారే సమాజమునకు స్థిరత్వము నిచ్చి, వాడుకలో వున్న అవాంఛనీయ, అసత్య ప్రచారములను సరిచేసి చూపిస్తారు. కాలానికి కాయకల్పము(చికిత్స) చేసి వాతావరణములో నవజీవన ప్రాణప్రవాహము నింపుతూవుంటారు.

యుగపరివర్తనకు అవసరమైన రంగము సిద్ధముచేసిన వ్యక్తుల కార్యకలాపాలపై దృష్టివుంచితే ఒక విషయము స్పష్టముగా అర్థమవుతుంది. ఎక్కడ ప్రతిభను సరియైన దిశలో నియోగిస్తామో ఆ వ్యక్తికే కాదు, ఆ వాతావరణమునకు కూడా కాయకల్పచికిత్స జరిగిపోతుంది. మహాపరాక్రమవంతుడైన రాణాప్రతాప్, శివాజీ, సుభాష్‌చంద్రబోస్, గాంధీమహాత్ముడు వీరంతా ఈ శతాబ్దములలో జన్మించిన మహామానవులు. వీరు తమ ప్రతిభను సవ్యమైన రీతిలో వుపయోగించి అసంభవమును సంభవము చేసి చూపించారు. వాస్తవానికి మహామానవుల జీవితమే ఒక ప్రయోగశాల. వానిని ఉదాహరణగా తీసుకుంటే చాలా పొందగలుగుతాము, నేర్చుకోగలుగుతాము.

ప్రతిభను వృద్ధిపరచే ప్రశిక్షణ నిచ్చే కళాశాలలు విద్యాలయాలు లేవు. దానికొరకు నిర్ధారిత సిద్ధాంతములను జీవితములో అమలుపరచుకొనుటకు తగిన అవకాశమును, వాతావరణమును స్వయముగా వెతుక్కోవల్సివుంటుంది. ఇటువంటి అవకాశములన్నీ కలసి ఒకచోట వుండవు. వాటిని గింజలు ఏరుకునేవారివలె ఏరుకుని సంచిలో నింపుకుంటూ



వుండాలి. కానీ ఈరోజులలో ఇటువంటి ఒక సుయోగము మనముందు వున్నది. దీనితో ఎవరైతే సంబంధము జోడించుకుంటారో వారికి అన్నిరకాలైన సుయోగములు చేతిలోకి వస్తాయి. దాని సహాయముతో ప్రతిభను పెంపొందించుకొనుట యనే సౌభాగ్యము అనాయాసముగా ప్రాప్తిస్తుంది. ఇటువంటి సౌభాగ్యము అప్పుడప్పుడుమాత్రమే మనముందుకు వస్తుంది. మరియు దానిని అదృష్టవంతులుమాత్రమే గుర్తించి లాభము పొందుతారు. హనుమంతుడు సమయము గుర్తించి కొద్ది సమయములోనే సముద్రమును లంఘించి, పర్వతమును ఎత్తి, లంకను మట్టిలో కలిపిన గౌరవాన్ని పొందాడు. దానినే సమయముయొక్క గుర్తింపు అని చెప్పవచ్చు. ఒకవేళ ఆ సమయములో హనుమంతుడు ఆ పనిని నెరవేర్చివుండకపోతే సుగ్రీవుని సేవకుడైన వానరముగానే రోజులు గడుపవలసివచ్చేది.

## 4. యుగసృజన నిమిత్తము ప్రతిభావంతులకు సవాల్

ఇప్పుడు మనము జీవిస్తున్నది యుగసంధి సమయము. ఈ యుగసంధి సమయములో అవకాశము జారవిడుచుకోకూడదు. ఆపదకాలమందు లోకులు తమ నిత్యావసరములను వదిలి దుర్ఘటననుండి తప్పించుకొనుటకు పరుగెత్తుతారు. అగ్నిప్రమాదములు, భూకంపాలు, దుర్భిక్షము, మహమ్మారి, దుర్ఘటనలు ఇలాంటి పరిస్థితులలో ఉదారసేవాభావన

పరీక్షించబడుతుంది. భావనాశీలురు ఈ పరీక్షనుండి తప్పించుకోచూడరు. ఉపేక్షించేవారు తిరస్కరింపబడతారు. మరియు సేవాసాధనాల యందు నిమగ్నులై సర్వదా సర్వకాలాలలో మనుష్యుల మనస్సులపై తమ ప్రామాణికతయొక్క మాహాత్మ్యపు గుర్తులను లోతుగా ముద్రిస్తారు. కాలాంతరములో వారికి అనేక రకాలుగా అత్యంత గొప్ప వరిష్ఠత ప్రసాదింపబడుతుంది.

ఆపదకాలములో రాజపుత్రుల కుటుంబాలనుండి ఒక వ్యక్తి సైన్యములో చేరుతూవచ్చారన్నదానికి ఇతిహాసమే సాక్ష్యము. సిక్కుధర్మము స్థాపించబడినరోజులలో విపత్తులు సంభవించినప్పుడు ఆ ప్రభావ ప్రదేశాలలోవుండే సిక్కు కుటుంబాలనుండి కుటుంబానికి ఒక 'వ్యక్తి' చొప్పున సైన్యములో చేరుటకు ప్రోత్సహింపబడ్డారు. ఆనాటి పరిస్థితితో పోలిస్తే ఈనాడు ఉన్న ఆపద తక్కువ కాదు. నవసృజన యందు పాలుపంచు కొనుటకు ఒక కుటుంబమునుండి ఒక్కొక్క ప్రతిభావంతుడు ముందుకు రావాలి. మరియు భారతభూమికి సత్యయుగపు గౌరవమును నిరంతరము సిద్ధింపజేయాలి. 21 వ శతాబ్దిలో సత్యయుగము తిరిగివచ్చే అవకాశములు ఎక్కువగా వున్నాయి. కొన్ని చిహ్నములు ముందుగానే ప్రకటీకరింప బడుతున్నాయి. ఎటువంటి వ్యక్తిత్వములు వుద్భవిస్తున్నాయంటే లోకవ్యవహారమును ప్రక్కకు నెట్టి, తమ భావసంవేదనలను, కోరికలను, గతివిధులను సృజన ప్రయోజనాలకే సమర్పించు కుంటున్నారు. వారి సమర్పణ, అంధకారములో వెలుగుతున్న



కాగడా పాత్ర పోషించి అందరి కళ్ళల్లో మెఱుపులు పుట్టిస్తోంది.

స్వర్గము-ముక్తి, దివ్యదర్శనము, వాటికొరకు ఎదురుచూడవలసివుంటుంది. మరియు నిరాశకూడా పొందవల్సివుంటుంది. కానీ సత్ప్రయోజనముల కొరకు చేయబడే ఆదర్శవంతమైన సాహసములు వ్యక్తిత్వమును ఎంత ప్రామాణికముగా, ప్రఖరముగా మరియు ప్రతిభావంతముగా మారుస్తాయంటే వాటి లాభము దైవీసంపదతో సమానము. దానిముందు ఈనాడున్న భౌతికసంపదలు, సౌకర్యములు నిస్సారమైనవి. ధనాఢ్యులు, విద్వాంసులు కొంతమందిమీదే తమ అధికారమును చూపించగలుగుతారు. కానీ మహామానవుల స్థాయిగల ప్రతిభావంతులు, ఇతిహాసమును, సమస్త మానవజాతిని కృతకృత్యులను చేస్తారు.

ప్రతిభల ప్రయోగము ఎక్కడెక్కడ ఔచిత్యమార్గములో జరిగిందో అప్పుడు అక్కడ అన్నిరకాల గౌరవపురస్కారములు అందుకున్నది. మంచిర్యాంకులో వుత్తీర్ణుడైన విద్యార్థి పురస్కారములు గెలుచుకోవడమేకాకుండా స్కాలర్‌షిప్‌కి అధికారి అవుతాడు. సైనికులలో విశిష్ట సేవలందించినవారు పతకములతోపాటు పదోన్నతినికూడా పొందుతారు. లోకనాయకులు అభినందనీయులు. ప్రపంచములో వారికి మహామానవులనే గౌరవము ఇవ్వబడుతుంది. మరియు భగవంతుడు వారిని హనుమంతుడు, అర్జునుడు వంటివారితో సమానమైన ఆత్మీయులుగా గుర్తిస్తాడు.

**యుగసృజన చాలా పెద్దపని, అది ఏ వ్యక్తికో, ప్రాంతానికో, దేశానికో చెందినది కాదు, విశ్వవ్యాప్తముగా నున్న సమస్తమానవజాతి చింతనలు, నడవడిక మరియు వ్యవహారములలో ఆమూలాగ్రము మార్పు తీసుకురావల్సివున్నది.** పతనోన్ముఖ ప్రవాహములు తూఫాను వంటి వేగమును పొందుతాయి అటువంటి ప్రవాహమును దారిమళ్ళించి మరల దానిని ఉత్కృష్టత అనే దిశవైపు త్రిప్పడము అసాధారణమైన దుస్సాహసముతో కూడిన ప్రయత్నము అవుతుంది. క్యాన్సర్ రోగిని, రోగవిముక్తి జేసి, ఆరోగ్యవంతునిగా, వస్తాదు వలె సమర్థునిగా చేయటానికి ఒక చమత్కారముతో కూడిన కాయకల్ప చికిత్స చేయవలసివుంటుంది. ఇటువంటి పనిని ఒక , సామ్రాట్ అశోకుడు లాంటి వాడు ఎవరో ఎక్కడో చేయ గలిగాడు. కానీ ఈ ప్రక్రియను సార్వభౌమము చేయాలంటే ఎంత కష్టసాధ్యమో అసంభవమును సంభవముచేసి చూపించాలనే వ్రతమును తీసుకున్న వారే ఊహించగలరు. ఏమిచేయనివారికి మాత్రము ఇది పిల్లల చేష్టలతో సమానంగా అనిపిస్తుంది.

దుస్సాహసములు చేయటానికే విశేషంగా సృజనాత్మకత గల ప్రతిభావంతులు ఉరకలువేస్తూవుంటారు. విరిగిపోయిన అవయవమునకు మందువేసి, దాని స్థానములో ఇంకొకటి అతికించి పూర్వస్థితికి తెచ్చుట కష్టసాధ్యమైన శస్త్రచికిత్స అనే చెప్పాలి. యుగసమస్యలను పరిష్కరించి, అనౌచిత్యమును నిర్వీర్యముచేసి సృజన అనే అభినవ ఉద్యానవనమును వికసింపజేయుటకు ఎటువంటి వ్యక్తిత్వము కలవారు కావాలంటే



వారు పరావలంబన అనే హీనస్థితినుండి, స్వార్థపరత్వము అనే సంకీర్ణత నుండి పైకిలేచి తమను తాము సంస్కరించుకొనుటతోపాటు వాతావరణమును కూడా సుసంస్కారములతో నింపగలిగే భావసంవేదనలను అంతః కరణములో నింపుకొనివుండాలి.

ఆత్మబలమును పెంచుకోవలెనంటే ఉపాసనయే మార్గము, దీనిద్వారానే మనోవాంఛల పూర్తి మొదలు స్వర్గము, ముక్తివరకు, దేవతలను మరియు భగవంతుడిని కూడా తమ మాన్యతల కనురూపమైన ఆకృతిగా దర్శనమివ్వవలెనని కోరుకోవచ్చు. బుద్ధి-సిద్ధి లభించాలని అందరు కోరుకుంటారు. వారు చిత్రవిచిత్రములైన ఆసక్తిని రేకెత్తించే కుతూహలములే సఫలత అనుకుంటారు. చమత్కారములు చూడటానికి, చూపించటానికి మాత్రమే వారి పరిమితమవుతారు. కానీ వాస్తవము ఇది కాదు. ఒకవేళ ఆత్మశక్తి జాగృతమైతే ఆదర్శవంతమైన ప్రతిభమాత్రమే వారికి అనుభవములోకి వస్తుంది. దానిద్వారానే వారు విధ్వంసము నుండి బయటపడి సృజనాత్మకతకు జీవము పోయుటలో సమర్థులవుతారు. ఇది దైవీవరదానము. దానిని సిద్ధపురుషుల అనుదానమని కూడా చెప్పవచ్చు. యదార్థముయొక్క అన్వేషణలోకూడా ఇది సత్యమని నిరూపించబడినది.

శంకరభగవానుడు పరశురామునికి గండ్రగొడ్డలిని ప్రసాదించాడు, దానితో ఆయన పృథ్విని 21 సార్లు అనాచారుల నుండి రక్షించాడు. సహస్రబాహుడైన కార్తవీర్యార్జునుని

అజేయమని చెప్పబడే శక్తిని కూడ ఆయన దీనిద్వారానే అణిచివేశాడు. ప్రజాపతి దధీచియొక్క అస్తికలు కోరి ఇంద్రునికి వజ్రసమాన ప్రతిభను ప్రసాదించాడు, దానితో ఆయన వృత్రాసురుడనే దానవుని నిర్మూలించగలిగాడు. అర్జునునికి దేవతలనుండే గాండీవము లభించింది. ఛత్రపతి శివాజీకి భవానీమాత ఖడ్గము ప్రసాదించినదని చెబుతారు. వాస్తవానికి ఇది అస్త్ర-శస్త్రములు గురించి చెప్పుకోవడముకాదు లాఠీలతో రాళ్ళతోనే అనీతిని రూపుమాపగలిగే సమర్థతను తెలియజెప్పడము. గాంధీజీ సత్యాగ్రహము చేస్తున్నప్పుడు ఆ స్థాయిలో వున్న వ్యక్తుల అవసరమే కలిగింది.

బుద్ధి-సిద్ధులద్వారా ఎవరినీ పందెముగెలిపించే వాడుగా, లేక కుతూహలమును కలిగించే మనోల్లాసమును చూపింపవాడిగా ఊహించ కూడదు. విశ్వామిత్రుడు రామ-లక్ష్మణులను యజ్ఞము పేరుతో తన ఆశ్రమమునకు తీసికెళ్ళాడు. అక్కడ వారికి బల, అతిబల అనే విద్యలను ప్రదానము చేశాడు. వాటిని అభ్యసించి వారు శివధనుర్భంగము, సీతాస్వయంవరములో విజయము, లంకలో అసురుల దమనము మరియు రామరాజ్య రూపములో సత్యయుగమును తిరిగి స్థాపించడము వంటి కార్యములను సమర్థవంతముగా నిర్వహించారు. విశ్వామిత్రుడే తన ఇంకొక శిష్యుడు హరిశ్చంద్రునికి ఎటువంటి స్థాయిలో కీర్తిని ప్రసాదించాడంటే దాని ఆధారముగా ఆయన తత్కాలీన యుగసృజనమనే పెద్ద ప్రణాళికను



సఫలమొందించాడు. దీనితోపాటే హరిశ్చంద్రుని యశోసౌరభము ఎంతవరకు వ్యాపించిందంటే, ఆ సుగంధానికి దేవతలు కూడా మోహితులై ఆయనకు ఆరతి పట్టడానికి భూమిమీదకు వచ్చారు.

చాణుక్యుడు, చంద్రగుప్తునికి ఏవిధమైన ఖజానాలు త్రవ్వి చేతిలో పెట్టలేదు. ఎంతటి సంకల్పసిద్ధిని ప్రసాదించాడంటే దానిద్వారా చంద్రగుప్తుడు ఆక్రమణదారులందరినీ పారద్రోలి చక్రవర్తి స్థాయికి ఎదిగాడు. సమర్థగురురామదాసు శివాజీని ఎంత ఉత్సాహపరచాడంటే అజేయమని భావించబడే మొగల్ సామరాజ్యాన్ని ముప్పు తిప్పలు పెట్టాడు. ఛత్రసాలుడు ప్రాణనాథమహాప్రభు అనబడే సిద్ధపురుషునివద్ద ప్రాణదీక్ష పొంది, తద్వారా ఏవిధంగా చూసినా రాజర్షి అని పిలువబడ్డాడు.

దేవతలు సిద్ధార్థుని రాజకుమారుని వలె ఉంచక ధర్మచక్ర ప్రవర్తనలో సంలగ్నమయ్యే విధముగా యుక్తిపన్నారు. సిద్ధపురుషుడని చెప్పబడే గోరఖనాథుడు, మత్స్యేంద్రనాథుని తపోవైభవములకు అధికారి అయినాడు. రామానందులవారు కబీరు కేమైనా స్వర్ణనిధి అప్పగించాడా? కులీనత మరియు విద్వత్తు లేకపోయినా, ఆ సమయములో ప్రచండ ప్రవర్తకుని రూపములో ప్రఖ్యాతి చెందగలిగే ప్రతిభను ప్రసాదించాడు. భగవానుని భక్తులలో అందరికీ ఉపయోగపడేది నారదమహర్షియే. ఆయనకు ప్రతివొక్కరిలో భావసంవేదనల బీజారోపణ నిరంతరము చేస్తూ వుండే తపన వున్నది. వాయుదేవుడు రామచరిత్రకి మేరుదండము వంటి పాత్రను నిర్వహించగలిగే వర్చస్సు తన పుత్రుడైన

హనుమంతునికి ప్రసాదించాడు. గాంధీజీ తన ప్రీతిపాత్రుడైన వినోబాకు మహాప్రయోజనముల కొరకు మరణమునుసైతము లెక్కచెయ్యనటువంటి భావసంవేదనలను ప్రసాదించాడు. ఆయన సంపర్కములోనికివచ్చే అన్యులుకూడా అంతటి ప్రతిభనుపొంది తమ చరిత్ర మరియు కర్తృత్వములతో జనమానసములపై లోతైన ముద్రను వేయుటలో సఫలీకృతులైనారు.

యాదవేంద్రపురీ అనే సాధువు తన శిష్యుడైన చైతన్యుని జనజాగరణ అనే కర్మక్షేత్రములోకి పంపించాడు. విరజానందులవారు దయానందులవారిని ఇటువంటి పురుషార్థమునకే ఉద్యుక్తులగుటకు ప్రేరేపించారు. శ్రీరామకృష్ణపరమహంసద్వారా వివేకానందుడు నడిపింపబడ్డ మార్గము లోకకళ్యాణముకొరకు సమర్పితమై స్వయంసంకల్పుడైన నరరత్నమువలె వెలుగొందుతూ మూర్ఛావస్థలో వున్న సంస్కృతికి ప్రాణచేతనను నింపే రాజమార్గము.

అగస్త్యమహర్షి భగీరథుని రాజమార్గమును వదిలి గంగావతరణ మనే మహాకార్యమునందు నిమగ్నుని చేశారు. లక్ష్యము ఎంత ఉచ్చస్తరీయమైనదంటే దానిని సఫలము చేయుటలో తోడ్పడుటకు స్వయంగా శంకరుడే కైలాసము వదలి రావల్సివచ్చింది. యోగిపుంగవుడైన భర్తృహరి తన తమ్ముడైన విక్రమాదిత్యుని ఆదర్శవంతుడైన పాలకునిగానూ, మేనల్లుడైన గోపీచంద్‌ని తత్త్వదర్శనము అవగాహన చేసుకునేందుకు



ప్రోత్సహించాడు. ఇంతకంటే ఎక్కువగా తమ స్వజనులకు, సంబంధీకులకు వారు ఇంకేమి ఇవ్వగలరు?

సామ్రాట్టు అశోకుడు తాను పొందిన ప్రేరణకొరకు తన సుపుత్రుడైన మహేంద్రుని, పుత్రిక అయిన సంఘమిత్రను పరివ్రాజకులుగా ధర్మప్రచారము నిమిత్తము సమర్పించాడు. స్వయముగా బుద్ధభగవానుడు తన కుమారుడు రాహుల్‌కు కూడా ఇదేవిధమైన దీక్షను యిచ్చాడు. బుద్ధుని పరంపరలో ఆమ్రపాలి మొదలు కుమారజీవునివరకు అనేకమంది ప్రతిభాశీలురు తమ భౌతిక సుఖమునకు క్రోసుల దూరములో వుండి ధర్మ ప్రయోజనము కొరకే అంకితమయ్యారు. మధ్యపూర్వమునంతటినీ భారతీయ సంస్కృతియొక్క ఛత్రఛాయలోకి తెచ్చిన ఘనత, మహానుభావుడైన కౌండిన్యునికే చెందుతుంది. ఆయన తన జీవితమంతా ఉన్నతలక్ష్యముకొరకే శ్రమించాడు.

మన పురాణముల ముడులను విప్పితే సందులలోకి వెళితే ఎవరైతే విరివిగా వైభవమును పెంచుకొని సౌకర్యములు అనుభవించి, దర్పమును ప్రదర్శించి మరియు తన వారసులకొరకు ఖనాజాలు తయారుచేశారో వారు మరణము అనే ఫలితములను పొందారు. బహుశా వీరు కూడా మహాపురుషులకంటే తక్కువ శ్రమ చేసివుండరు. కానీ సంకీర్ణస్వార్థమనే పరిధి దాటని కారణముగా సురదుర్లభమైన మానవజీవిత సంపదను వ్యర్థప్రయోజనములకొరకు వినియోగించి పశ్చాత్తాపముతోనే మరణించివుంటారు. దీనికి విరుద్ధంగా మహర్షి

కర్వే, హీరాలాల్ శాస్త్రి, బాబాసాహెబ్ ఆప్టే, మాననీయ మాలవీయుగారు, భామాషాహ్, స్వామీ శ్రద్ధానంద, అహల్యాబాయి, సుభాష్‌చంద్రబోస్ వంటి మహానుభావులు ప్రాతః స్మరణీయులుగా గుర్తింపబడ్డారు. వారు తమ భోజనము, బట్టలు, నిర్వహణ తామే చూసుకున్నారు, కానీ మొత్తము వర్చస్సును పరమార్థ ప్రయోజనములకొరకే సమర్పించారు. విదేశీప్రతిభాశీలురైన జపాన్ గాంధీగా ప్రసిద్ధి చెందిన కాగావా, బెడెన్‌పావెల్, రూస్‌కు చెందిన మార్క్స్, లెనిన్ మొదలైనవారు ప్రపంచ ఇతిహాసములో మెఱిసే వజ్రాల వలె గణనీయులు. వాస్తవానికి ప్రతిభాశీలురు ప్రపంచములో ప్రతిచోటా వున్నారు. ధనాఢ్యులు, శాసనాధ్యక్షులు, కళాకారులు, కష్టపడి పనిచేసేవారు, వైజ్ఞానికులు మరియు మహాత్ములు తమతమ పద్ధతిలో పనిచేస్తూ కనిపిస్తారు. వారికి ఏ బాధ్యత ఇవ్వబడిందో, అది వారు తమ తీవ్రతతో మరియు ప్రచండతతో ఆశ్చర్యజనక ఫలితములు సాధించారు . ఈ వర్గమును యుగచేతన వదిలే ప్రసక్తేలేదు. వారిని సమయానుకూలముగా మార్చుకునేందుకు వారిని ఓ కుదుపు కుదుపుతుంది. ఇప్పటివరకు వారు స్వార్థపరత వైపు మరియు అపాయములవైపు ప్రోత్సహింపబడివుండవచ్చు; కానీ ఇకముందు తమ శక్తిసామర్థ్యములను మలచుకొని, మెలిత్రిప్పి సృజన ప్రయోజనములవైపే నియోగించవల్సివుంటుంది.

తూఫానుల, భూకంపముల, విస్ఫోటనము, ఆందోళనల ఉద్గమస్థానమేదైననూ, ఎప్పుడైతే అవి గతిశీలమౌతాయో అప్పుడు వ్యాపించుట మొదలెడతాయి. రాచరికపు క్రాంతుల శృంఖల ఇదేవిధంగా వ్యాపించి అసంఖ్యాకులైన రాజుల కిరీటములను అనాయాసముగా పడివేస్తూ వెళ్లిపోయింది. సృజనకు కూడ ఒక తరంగము వుంటుంది. ఎప్పుడో సత్యయుగములో ఇటువంటి ఋతుపవనాలు వీచివుంటాయి. అవి భూమిపై మెత్తని మఖమల్ తివాచీని పరస్తూ స్వర్గయుగపు వాతావరణాన్ని నిర్మించాయి.



రాత్రియొక్క తమస్సు ఎల్లప్పుడూ వుండదు. పగలు ప్రకటితమవ్వవల్సిన అవసరము ఏర్పడుతుంది. అప్పుడు చిన్న చిన్న పక్షులు తమ కిలకిలారావములు, గజరాజు గర్జనలు దశదిశలను ప్రతిధ్వనింపజేస్తాయి. ఇటువంటి సుయోగ్యమైన వాతావరణమే ఈరోజులలో రాబోతోంది. ఇదే అందరూ ఆశించవల్సినది.

## 5. ప్రతిభా సంవర్ధనకొరకు మూల్యము చెల్లింపవలసినదే

గాంధీయుగములో ఏ సత్యాగ్రహులైతే పైకి లేచి ముందుకు వచ్చారో, వారు స్వతంత్ర సమరయోధులుగా యశస్సును గడించారు. తామ్రపత్రము, పెన్షను మరియు రాకపోకలకొరకు ఉచిత పాసులు వంటి లాభములతో గౌరవింపబడ్డారు. వారిలో వరిష్ఠులు, విశిష్టులు అయినవారు దేశముయొక్క శాసనమును సూత్రసంచాలన చేయగలిగే మూర్ధన్యులయ్యారు. బాపూజీతో

సంపర్కములో వుండే నెహ్రూ, పటేల్ వంటి అనేక రత్నాలు ఎటువంటి వారంటే వారి స్మారకములుకూడ నమస్కరింపదగినవి. చరిత్రలోని పుటలలో ఇటువంటి యశోగాథలు చదివినపుడు భావవిహ్వలత కలుగుతుంది. అది వారి ప్రచండప్రతిభయొక్క ప్రతిఫలముమాత్రమే. ఒకవేళ వారుకూడ కుచ్ఛితమైన స్వార్థపరాయణ గలిగి తమ అభిప్రాయాలే వుంచుకుంటు, ఏదో కొద్ది సుఖసాధనాలకే మనస్సు పారేసుకుంటే, ప్రకాశస్థంభాలుగావుండే అదృష్టమునుండి, సౌభాగ్యమునుండి వంచితులయ్యేవారు. ఆరోజులలో కృపణత నిండినవారు తమని వీరితో పోల్చుకుంటే 'మాయా లభించలేదు రాముడు లభించలేదు' అనే స్థితిలో పశ్చాత్తాపపడుతూ వుంటారు. కానీ గతించిన కాలము తిరిగి ఎలా వస్తుంది?

బుద్ధుడు, గాంధీ, దయానందుడు, వివేకానందుడు, వినోబావంటి మహాత్ములను స్మరించినప్పుడు ప్రతీ ఆలోచనాపరుని అంతఃకరణ ఉప్పొంగుతుంది. ఇది చదివేవారికి 'మాకుకూడా అటువంటి శ్రేయస్సు లభిస్తే ఎంత బావుంటుంది?' అని అనిపిస్తుంది. అలాంటి అవసరాన్ని పోగొట్టుకొని వారు ఏ కోరికలు పూర్తిచేసుకోవడముకొరకు పగటికలలు కనివుంటారో వాటినికూడా ఎవరు పూర్తిచేసుకోగలిగారు? తృష్ణ అనేది వ్యక్తి చనిపోయేవరకు ప్రౌఢముగానే వుంటుంది. గొప్పలు కలలు కనే వారు కుబేరుని వంటి ధనాఢ్యులుగా, ఇంద్రునివంటి ప్రతాపవంతులుగా అవ్వాలనుకుంటారు. కానీ గానుగెద్దు లాగా



తిరుగుతూ తమ జీవితాన్ని కేవలము నిరర్ధకము చేసుకుంటారు. స్మశానములోని భూతాలవలె తిరుగుతూ భయపెడుతు వుండటము తప్ప వారేమీ చేయలేరు.

భాగ్యశాలి ఎవరంటే ఆదర్శములతో సంబంధమును పెంచుకుంటూ మహానత అనే మార్గము నెంచుకుని దానిని అనుసరించే అసంఖ్యాకులకు, గౌరవమును-హుందాతనమును లక్ష్యములుగా ప్రసాదించే ఊర్జతో నిండిన ప్రకాశమును అందించే, క్రియాకలాపాలను చేసేవాడు. మూర్ఖులను, బుద్ధిమంతులను .గుర్తించుట ఇలాంటి నిర్ణయముల మీదే ఆధార పడి ఉంటుంది అటువంటి అవసరము, సుయోగము ఈరోజులలో వున్నది. దీనినే భగీరథుడు మరియు అర్జునునివంటివారు తమ ఉదాత్తమైన సాహసమునకు బదులు ఖరీదు చేశారు. అనాయాసముగా వరదానము ఎవరికి లభిస్తుంది? దేవతలు, కుపాత్రులు మరియు అసమర్థులపై కృపను చూపిస్తారా? పాత్ర ఎంత లోతుగా ఉంటే వర్షముయొక్క నీరు అంత విశాల జలాశయరూపములోనే ఓలలాడుతుంది.

ఈ యుగసంధియొక్క ప్రభాతపర్వము ఎటువంటిదంటే ఇందులో మహాకాలునకు ప్రాణవంతులైన ప్రతిభల యొక్క అసాధారణ ఆవశ్యకత వున్నది. దైవీప్రయోజనములు మహామానవులద్వారానే క్రియాన్వితమవుతాయి. అదృశ్యశక్తులు వారిలో ప్రేరణలను మాత్రము నింపుతాయి. వ్యక్తి స్వేచ్ఛా నిర్ధారణలు చేస్తాడు, వాటిని ఎన్నుకోనూవచ్చు, తిరస్కరించనూ

వచ్చు. కృష్ణుడు, అర్జునునితో ఏమి చెప్పాడంటే - 'దుష్టులైన కౌరవులు ముందే మరణించారు. నేను ముందేవారి తేజస్సును హరించివేశాను. నీవు ధర్మయుద్ధమునందే నిమగ్నుడవై యశస్సును పొందు. వాస్తవానికి యుగముయొక్క వికృతులు శమింపక తప్పదు. నవసృజనయొక్క ఎటువంటి మహాయజ్ఞము జాజ్వల్యమానమవ్వాలంటే రాబోయే దీర్ఘకాలమువరకు సుఖశాంతులతో మరియు ప్రగతిమయ వాతావరణము నిలిచివుండి, ఏకత మరియు సమతకు మాన్యత లభించి, నాశనము స్థానమును సృజనను గ్రహించి, చేతన భౌతికశక్తులు కేవలము సత్ప్రయోజనముల నిమిత్తమే వినియోగించబడాలి. ఇటువంటి ఉజ్జ్వల భవిష్యత్తుకే 'సత్యయుగపునరాగమనము' అని నామకరణము చేయబడినది. అనీతియొక్క రాక్షసత్వాన్ని మర్దించుట దేవతలయొక్క సామూహిక శక్తి-సంఘశక్తి అయిన దుర్గాదేవి అవతరణ వల్లనే సాధ్యమయ్యింది. దాదాపు అటువంటి పురాతన ప్రక్రియయొక్క ప్రత్యావర్తనమే క్రొత్త దిశలో, క్రొత్త రూపముతో ఈరోజున సంభవించబోతోంది. ఆ ప్రవాహంలో కలసిపోవుటకు సామాన్యమైన ఆకు వలె తేలికగా వుంటూ జలధారలపై సవారీ చేస్తూ ఎటువంటి విశేషప్రయత్నము చేయకుండానే మహాసముద్రములో లీనమైపోయే ఫలితము పొందవచ్చు.

తన పని మీద, ఎవరినుండైనా ఏదైనా పొందుటకు ఎక్కడికైనా వెళ్ళడము ఒక పద్ధతి . మరియు సమర్థ శక్తిమంతుని



ద్వారా సహాయకుడిగా పిలుపు నందుకుని అక్కడకు చేరుకోవడము ఇంకో పద్ధతి. మొదటి భాగములో అడిగె వాని దీనత్వము, ఇచ్చే వాడి స్వాభావికమైన ఉపేక్షతో ఉంటుంది. ఆహ్వానించిన అతిథిని తీనుకురావటానికి స్టేషన్‌కు పూలమాలలతో వెళ్ళి సగౌరవంగా స్వాగతము పలుకుతారు. అతని మాటలకు ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. ఆహ్వానింపబడిన వ్యక్తికి ఆహ్వానముయొక్క వుద్దేశ్యము అర్థము చేసుకోని వారితో భాగస్వామ్యముకూడా పొందేటంత అవకాశము ఇవ్వబడుతుంది. మహాకాలునిద్వారా ప్రజ్ఞాపరిజనులకు పంపుతున్న ఆహ్వానము ఇదేవిధంగా అర్థము చేసుకోవల్సివుంటుంది. రాముడు స్వయముగా ఋష్యమూకపర్వతము పైకి వెళ్ళాడు. వెళ్ళి సుగ్రీవుడు-హనుమంతుడియొక్క సహకారముకొరకు ఒప్పందము చేసుకుని తిరిగివచ్చాడు. రామకృష్ణపరమహంస -వివేకానందుని ఇంటికి వెళ్ళి ఆయనను దేవసంస్కృతి పునరుత్థానములో సంలగ్న మయ్యేందుకు ఒప్పించాడు. అర్జునునికి, శ్రీకృష్ణభగవానుడు నవ్వముగా అర్థమయ్యేలా వివరించడము మొదలు బెదిరించడము వరకు అన్నిరకాల పద్ధతులను ప్రయోగించి యుద్ధసన్నద్ధుని గావించాడు. సమర్థరామదాసు మరియు శివాజీ, చాణక్యుడు- చంద్రగుప్తుల మధ్య ఇటువంటి సంఘటనాక్రమమే చోటుచేసుకున్నది. దానితోపాటే ఆవశ్యకమైన శక్తిని సాఫల్యతను ప్రదానము చేయుటకు అవసరమైన పరిస్థితులు ఏర్పరిచారు, దూర దృష్టిగలిగి సత్య దృష్టి గల వ్యక్తులు, 'తన అసమర్థతను

వ్యక్తము చేసి ప్రాణవంతుల ఎదుట మెురపెట్టుకునే కార్యక్రమము మహాకాలుడు చేపట్టలేదు, సునిశ్చిత సంభావనలలో భాగస్వాములను చేసి అజస్రమైన సౌభాగ్యమును ప్రసాదించుటకు ఎన్నుకొన్నాడు' అనేది స్పష్టముగా దర్శించగలరు. ఈవిధంగా వర్షిస్తున్న వరదానములను ఉపేక్షించి, అవమానించడము అనేది దూరదృష్టిలేని వారికిమాత్రమే సంభవము. లోభమోహాలనే బంధనాలలో చిక్కుకుని బందీగావుండే స్వాతంత్ర్యము హీనస్థాయికి చెందిన ప్రాణులకి వున్నది. మరి మానవుడు విలువైన ఉజ్జ్వల భవిష్యత్తును ఆ తుచ్ఛతను ఆధారముగా చేసుకుని వదులు కుంటానని మెుండికేస్తే, అతనిని తెలివైనవారి వంక్తిలో ఎలా కూర్చోబెడతాము?

ప్రభుత్వము తన బాధ్యతపై సైనికులను యుద్ధానికి పంపుతుంది, అప్పుడువారికి అవసరమైన అస్త్రములు, ఉపకరణాలు, వాహనాలు, భోజనము, వస్త్రముల యెుక్క ఏర్పాటు కూడా చేస్తుంది మరియు వారి ఇంటిలోని పరివారమునకు నిర్వహణ నిమిత్తము వేతనముకూడా చెల్లిస్తుంది. అటువంటప్పుడు యుగసృజనకు నడుము బిగించే వారికి ఆవశ్యక ప్రతిభా, తగిన పరిస్థితులు లభించక పోవడము ఎలా జరుగుతుంది? నవసృజన సంభవించడము అనేది ఒక తథ్యము. ఎందుకంటే అది పూర్తి కాకపోతే 'మహాప్రళయ'మే మిగులుతుంది. కానీ విధాత ఇప్పుడు అందుకు సిద్ధంగా లేడు.



వ్యక్తి మరియు సమాజము ఇప్పుడు ఎంతలాగా ముడిపడినవంటే ఆ ఇద్దరి పరస్పర సమ్మేళనము నీటిలోని చేపల వలె అవిచ్ఛిన్నముగా వున్నది. ఎవరూ తమ సొంత వున్నతితో, సొంత సౌకర్యాలు సంపాదించుకుంటూ సుఖముగా వుండలేరు. చుట్టూ వున్న వాతావరణము విపత్తులతో నిండివుంటే సజ్జనులకు కూడా శాంతి లభించదు. అగ్ని మరియు అంటు రోగము(మహమ్మారి) ఇవి రెండు ఏవొక్క గృహమునకో పరిమితమై వుండవు. గుండాయిజం ఒకచోట మొదలయ్యిందంటే మొత్తము క్షేత్రమంతా ఆక్రమించు కుంటుంది. పెరిగిన జనాభా మరియు ఆధునిక ప్రగతి ఫలితముగా వ్యక్తిగత జీవితము సరిగా జీవించుటతోనే సరిపోదు. అందుచేత దిగజారుతున్న మానవుల మనోస్థితిని తిరిగి తప్పనిసరిగా లేపి, తనను- తాను వుంటున్న ప్రాంతమును రక్షించుకోవల్సివుంటుంది. సామూహికజీవనమే మానవుని నియతి. ఈరోజులలో సామూహికత అనివార్యమయ్యింది. తమ స్వార్ధమునే చూచుకునే వారు వాస్తవానికి సమున్నత సమాజములోనివారు అనుభవించే సుఖమును గురించి అర్ధము చేసుకోలేరు.

ప్రతిభను సంపాదించుకొనుటకు ఉచ్చస్తరీయ వాతావరణములోవుంటూ, ఉత్కృష్టమైన ఆలోచనలు మరియు ఆదర్శవంతమైన కార్యములలో నిమగ్నమైవుండాలి. వ్యక్తిగత పెరుగుదల, అభివృద్ధి కూడా ఇవి లేకుండా జరగదు. లోకసేవ మరియు ఉదారతతో నిండిన సద్గుణములను పెంచుకోకుండా,

ఏదో శరీరమును అలంకరించుకున్నంతమాత్రముననే ప్రభావశీలురయ్యే అవకాశము లభించదు. సద్గుణములను ప్రచారముచేసి మరియు అభ్యసించుటయే ఎవరినైనా యోగ్యునిగా తయారుచేస్తుంది. అప్పుడుమాత్రమే వారు ఇతరులనుండి సహయోగమును, గౌరవమును పొందగలుగుతారు. దీని సాఫల్యతపైనే ఏ ప్రతిభావంతుని గొప్పదనాన్నైనా సరిగా అంచనావేయగలము.

తుచ్ఛమైన స్వార్థము తీర్చుకోవటానికే మొత్తము శక్తిని వృధా చేయకూడదు. ఇందులో ఎంత లాభము కనిపిస్తుందో అంతకంటే ఎక్కువే నష్టము లభిస్తుంది. విస్తృతస్థాయిలో సార్వజనీన స్వార్థమే పరమార్థము. పరమార్థపరాయణులుకూడా తమ హితమున చూసుకుంటారు. దానితోపాటే చందనవృక్షము వలె చుట్టుప్రక్కలున్నవారికికూడా గరిమను ప్రసాదిస్తారు. ప్రతిభను సంపాదించుటకు సేవాసాధన అనే ప్రాథమిక తరగతిలో చదవకపోతే పని జరుగదు. ఉన్నతస్థాయి సేవా, సాధనలకు రెండు ప్రముఖ తత్త్వము లున్నవి. ఒకటి-సత్ప్రవృత్తుల సంవర్ధనము. రెండు- దుష్ప్రవృత్తుల ఉన్మూలనము. ఈ రెండు ప్రయత్నములను చెప్పట్టుటకు మన సమయము మరియు సాధనాలలు కొంత నియమితరూపములో ఇన్తూవుంటే అదే చాలా గొప్ప మహత్త్వపూర్ణమైన కార్యమని అర్థము చేసుకోవాలి. ఒక సునిశ్చిత వ్రతదీక్ష తీసుకుని దానిని నిర్వహించుకుంటు వుండుటలో తమ శ్రద్ధ, నిష్ఠ మరియు మనస్వితలను పరిచయము చేసుకోవచ్చు.



దీనినే 'ప్రతిభా పరివర్ధనము' యొక్క అనివార్యమైన ఫీజుగా భావించుకుంటూవుండాలి. యుగపరివర్తనకు కావల్సిన సరంజామా దీని ఆధారముగానే లభిస్తుంది.

## 6. ప్రతిభ యొక్క బీజాంకురములు ప్రతివొక్కరిలోనూ విద్యమానమైవున్నాయి

రహదారిమీద మోటారుయొక్క చక్రాలు పరిగెడుతూ కనిపిస్తాయి. కానీ ఇంజనుమీద వున్న పరదాను తీసి చూస్తే తెలుస్తుంది, దానిలోపల వున్న ఆయిల్ ఊర్జను వుత్పన్నము చేస్తున్నది అని. ఆ ఉత్పాదనలోకూడా బ్యాటరీకి, డైనమోకి వాటివాటి భూమికలు వున్నాయి. దాని ఊర్జతోనే అనేక యంత్రభాగములు తమతమ పద్ధతిలో తిరుగుతూ మోటారును రహదారిమీద పరిగెట్టిస్తూ వుంటాయి. మానవీయశక్తి కూడా ఇదేవిధంగా వుంటుంది. దాని భౌతికమైన నడతను గమనిస్తే మనిషి చేతులు, కాళ్ళు, తల, మొండెము, కళ్ళు మొదలైనవాటి సాయముతో పనులు చేసుకుంటూ కనిపిస్తాడు. కానీ చర్మము అనే పొరను తీసిచూస్తే లోపల వేరుగా వున్నట్లు తెలుస్తుంది. హృదయముయొక్క రక్తప్రసరణ, మాంసపుముక్కల ఆకుంచన - ప్రకుంచనలు, శ్వాసప్రశ్వాసలు మొదలైన కదలికలను లోపల వున్న అవయవములు చేస్తువుంటాయి. వాటి ఘర్షణ వల్ల ఊర్జ వుత్పన్నమవుతుంది. దానిద్వారానే శరీరములోని అన్ని అంగములు

వాటి వాటి నిర్ధారిత క్రియాకలాపములు నిర్వహించుకునే సామర్థ్యమును పొందుతాయి. వీటన్నింటిలోపల ఇంకా లోతైన ఒక పొర వున్నది. అది మస్తిష్కము మధ్యభాగములోని బ్రహ్మరంధ్రములో, విద్యుత్ప్రవాహములకు ఉద్గమకేంద్రముగా పనిచేస్తుంది. ఈ కేంద్రానికి కూడా స్వతంత్ర కర్తృత్వమేమి వుండదు. అది అఖిలబ్రహ్మాండమందు సంవ్యాప్తమైన మహావూర్జతో సంబంధము వుంచుకొని ఎంత అవసరమో అంత గ్రహిస్తూవుంటుంది.

అంగముల మరియు అవయవములు రక్తము, మాంసము, అస్తి, మజ్జా, వసా మొదలైనవాటితో నిర్మించబడినవని తెలుస్తుంది. కానీ వాస్తవానికి వీటిమధ్య కోట్లాది జీవకోశికల, ఊతకముల క్రియాశీలత కనిపిస్తుంది. వాటన్నింటి మధ్య ఒక స్వతంత్ర విశ్వము ఉద్భవించి, అభివర్ధన, పరివర్తన జరుగుతోందా అని అనిపిస్తుంది జీవకోశములు తమ స్థానములలో వ్యవస్థిత రూపములో ఉన్నట్లు కనిపిస్తాయి. కానీ ఇవి చాలా వేగముగా తమ పని చేసుకుంటూ, తమయొక్క పరిమితమైన సత్తా ఉపయోగించుకుని నశిస్తూ ఉంటాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే తమ మరణానికి ముందే ఆయా స్థానములలో తమ ఉత్తరాధికారి కోశములను స్థాపించి ఖాళీ అనేది ఏర్పడకుండా చూసుకుంటాయి. మృతమైన కోశములు చెత్తరూపములో బహిర్గమనరంధ్రముల ద్వారా బయటకు వెళుతువుంటాయి. జీవించివున్న కోశములు అన్నము, జలము,

యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 51

వాయువు వంటి పోషకమాధ్యమములను గ్రహించుట మొదలు వాటిని జీర్ణము చేయుటయందు నిమగ్నమైవుంటాయి.

కణకణములో నిరంతరము గతిశీలముగా వున్న ఈ ప్రక్రియ ఎంత వేగంగా వుంటుందంటే దాని అనవరత క్రియాశీలతను చూచి ఆశ్చర్యచకితులముకాక తప్పదు. ఇంతపెద్ద శరీరయంత్రము, ఇంత చిన్న ఘటకముల ద్వారా తయారగుట ఆశ్చర్యజనకమేమి కాదు. దానికంటే పెద్ద ఆశ్చర్యమేమిటంటే ప్రత్యేక జీవకోశములు సూక్ష్మముగా దాదాపు అదే క్రియాకలాపాలను అనుసరిస్తూ, తమతమ ప్రదేశాలలో గతిశీలముగా వుంటాయి. ఇది అంతా ఎలా జరుగుతుంది? శక్తి ఎక్కడనుండి వస్తోంది? సాధనములు ఎక్కడినుండి సమకూర్చబడుతున్నాయి? వీటన్నింటికి సమాధానము శరీరమునందలి కణకణములో సంవ్యాప్తమై గతిశీలముగావున్న విద్యుత్ప్రవాహముల వైపు చూపించే చెప్పవలసివస్తుంది. ఎందువలనంటే ఘటకములు అత్యంత చిన్నవి మరియు అవి పనిచేసే చేతనాస్థాయికూడా అత్యంత చిన్నదిగా ఉంటుంది. అందువలన విద్యుత్తు హిటర్ లేక తీగలను ముట్టుకుంటే తగిలే తీవ్రత అనుభవములోకి రాదు. అయినప్పటికీ అందులో వుత్పన్నమైన శక్తియొక్క ప్రచండత సునిశ్చితము. అలా కాక అసంఖ్యాక చిన్న ఘటకములన్నీ కలపి తయారైన శరీరమనే ప్రత్యేక ఘటకములో, తమతమ పనులను ఇంత నడుముబిగించి ఇంత సరైన రీతిలో చేయగలిగేవికాదు.

సంగ్రహకర్తలు లెక్కించినదేమిటంటే శరీరములోని చిన్న, పెద్దవైన అనేకానేక అంగప్రత్యంగములయొక్క విద్యుచ్ఛక్తిని ఏకత్రితము చేస్తే దాని శక్తి ఒక విశాలమైన విద్యుచ్ఛక్తి కేంద్రముకంటే తక్కువగా ఏమివుండదు. అలాగ కాకపోతే జన్మ మొదలు మృత్యుపర్యంతము అసంఖ్యాక క్షేత్రములలో అనేక స్థాయిలలో గతివిధులను ఆగకుండా అనవరతము పనిచేస్తూ ఈవిధంగా క్రియాశీలంగా వుండటమనేది అసంభవము. సుమారు 5 అడుగుల 6 అంగుళము లున్న ఈ శరీరము లోపల ఎంత శక్తి-సామర్థ్యములు దాగి వున్నాయంటే, విజ్ఞానము నుపయోగించి స్థూల ఉపకరణముల మాధ్యమముగా అంత శక్తి తయారు చేయాలంటే కొన్ని వైళ్ళ దూరము వ్యాపించియున్న విద్యుత్కేంద్రము అవసరమౌతుంది. ఇంత విరాట్ మరియు అవధులు లేని సంభావనలను నింపుకున్నది ఈ శరీర విద్యుత్ భాండారము.

సాధారణంగా ఈ విద్యుత్ప్రవాహము యొక్క ఒక చిన్న అంశమాత్రమే పనిచేస్తుంది. దానితో చిన్నచిన్న తేలికైనదైనదినచర్య జరిగిపోతుంది. జీవించడానికి కావల్సిన సంపాదన, దానికి పోషణ, నిద్ర-జాగృతి మరియు చిన్నా చితకా పనులు జరిగిపోతాయి. ఏ అంశము పనిచేయవలసివున్నదో అదిమాత్రమే అంతవరకే క్రియాశీలతను పొందుతుంది. పైపై శ్వాస తీసుకునే వారి ఊపిరితిత్తులు కొంతవరకే పనిచేస్తాయి, ఫలితముగా మిగిలిన భాగము నిర్బలముగా, దుర్బలముగా తయారైపోయి, ఏదోవిధంగా



తమ అస్తిత్వమును నిలబెట్టుకుంటూవుంటాయి. బద్ధకస్తులైనవారి శరీరములలో అధికభాగము నిష్క్రియముగా వుంటుంది. మరియు ఈ దౌర్బల్యాన్ని ఆధారముగా చేసుకొని అక్కడ రకరకాల రోగవిషాణువులు కూడుకుంటాయి. అవి శరీరము జీర్ణము చేసి తమ రంగును ఊసరవెల్లిలాగా మార్చివేసుకుంటాయి. మానవ మస్తిష్కములో కూడా ఇదేవిధంగా జరుగుతుంది. మానవుని కోరికలు-ఆకాంక్షలు చాలా పరిమితంగా వుంటాయి. వారు అవి పూర్తిచేసుకోవడానికి రకరకాల ఊహలతో జీవిస్తారు. మనస్సు మరియు బుద్ధియొక్క ఒక చిన్న అంశమే ఈ ప్రయోజనాలకి ఖర్చవుతుంది. ఏ శక్తి(క్షమత)ని లేక ప్రతిభను మనము ఉపయోగించుకోమో అది ప్రసుప్తస్థితిలోకి వెళ్ళిపోయి దాదాపు మూర్ఛితస్థితిలో ఏదో ఒక మూల పడిపోతుంది.

మానవీయ విద్యుత్‌భాండారము యొక్క హద్దులేని అవధులను ఉపయోగములను మరియు దాని క్షమత(కెపాసిటి)లను వైజ్ఞానికపరముగా లెక్కించి చూస్తే ఏమి తెలుస్తుందంటే, ఇతరులకు దీనిద్వారా ఎంతోమేలు చేయవచ్చు. అప్పుడప్పుడు మానవుని ద్వారా జరిగిన ఐతిహాసిక చమత్కారములు వాడుక భాషలో దైవీవరదానాలు అని పిలువ బడేవి ఈ శక్తి చమత్కారాలే. దీనినే రిద్ధి-సిద్ధుల భాండారము అని పిలుస్తాము. లేదా దివ్యవిభూతులు అని కూడా పిలుచుకుంటాము. ఇటువంటి సందర్భము లన్నీ కూడా సరైనవే, వాస్తవమైనవే. అందువలన మనిషి అసీమితశక్తుల భాండారము

XXXXXXXXXXXXXX

అని నమ్మక తప్పదు. ఈ మాటలను ఈవిధంగా కూడా చెప్పుకోవచ్చు. ఎలాగంటే - మానవుడు తపోబలముతో దేవతల నుండి వుచ్చస్తరీయ విభూతులను-వరదానాలను ప్రాప్తింపజేసుకున్నాడు అని. కానీ నిజానికి ఆ ప్రేరణ లన్నీ లోపలనుండే పొంగి పైకి వస్తాయి.

ఎవరికైతే పొట్టనింపుకోవడము - పిల్లల్ని కనడము అనే ఉద్దేశ్యము వుంటుందో, ఎవరైతే లోభము, మోహము, అహంకారముల నుండి పైకి లేవడముయొక్క ఆవశ్యకతను అర్థము చేసుకోరో వారి విషయములో ఏమి చెయ్యగలము? కానీ ఎవరికైతే ఏవో మహత్వపూర్ణమైన లక్ష్యాలను సాధించాలి అనే తపన వుంటుందో, వారికొరకు ఒక ఉపాయము వున్నది. అదేమిటంటే వారు ప్రసుప్తశక్తులను జాగృతపరచుకొని వాటిని ఏ స్థాయిలో అభ్యసించాలంటే వాని ఆధారముగా పెద్దపెద్ద పనులు చేసి లాభాన్వితులవ్వాలి. **ఇతరులనుండి సహాయము పొందాలి అనే మాటకు అధిక ప్రాధాన్యత నివ్వరాదు.** పురుషార్థము జాగృతమైనప్పుడు సహజంగానే వికసించిన పుష్పములను చూచి సీతాకోకచిలుకలు పరిభ్రమిస్తాయి, భ్రమరములు యశోగీతగానములను ఆలపిస్తాయి.

అధ్యాత్మ దర్శనము యొక్క సారాంశము ఇంతే 'నిన్ను నీవు తెలుసుకో', 'ఆత్మానంవిద్ధి'. నిన్ను నీవు వికసింపజేసుకో, ఉన్నత లక్ష్యము వైపు చేర్చే దారిలోనే ప్రయాణించు. ఈ శిక్షణ ఎవరిది వారికే. దీనిని స్వీకరించి అంగీకరించిన తరువాతనే



ఇతరులనుండి సమర్థన, సహాయము, అనుదానము అనే ప్రయోజనములను పొందగలమని ఆశించవచ్చు. దేవతలు కూడా తపస్వులకే వరదానాల నిస్తారు. మిగిలినవారు పూలు ప్రసాదముల దొన్నెలకోసము దేవస్థానములో అటుయిటూ తిరుగుతూ వుంటారు. భిక్షగాడు ఎంత సంపాదించగలుగుతాడో అందరికీ తెలిసినదే. అతను జీవితమంతా ఏదో లోటుతో, ఏదో అసంతృప్తి తో గడిపెస్తాడు.

వస్తుస్థితిని అర్థము చేసుకున్న తరువాతనే దీని నిమిత్తము ఉద్యుక్తులవుతూ తమని తాము అధిక ప్రామాణికముగా, ప్రఖరముగా తయారుచేసుకొనుటకూడా జోడించుకోవాలి. మొక్కుకోవడము కంటే సంకల్పమును దృఢముగా అవలంభించడమే ముఖ్యము. ఈ కారణముచేత అడుగు ముందుకు వేసేముందే తన లోపల అనంత సామర్థ్యము నిబిడీకృతమైవున్నది అని నిర్ధారించుకోవాలి. సృష్టికర్త మానవుని అసాధారణ సాఫల్యములను పొందేవిధంగా నింపివుంచాడు. కేవలము అవరోధములు అనే చిన్న చిన్న అడ్డుగోడలను కూలద్రోయుటకు సాహసము కూడగట్టుకోవడమే అత్యవసరము. గ్రుడ్డులోని పిల్ల సమర్థత రాగానే లోపలనుండి ప్రయత్నముచేసి పై పొరను పగులగొట్టుకొని బయటకు వస్తుంది. తర్వాత దాని తల్లి సహాయము చేస్తూవుంటుంది. ప్రసవవేదనకు కారణ మేమిటంటే గర్భస్థశిశువు బయటకు రావాలని తన శక్తిని ప్రయోగించడము. ఒకవేళ ఆ శిశువు దుర్బలముగా కానీ, మృత,

మూర్ఛితస్థితిలో వుంటే ప్రసవము చాలా కష్టమౌతుంది.

ఘర్షణ వలన వేడి పుడుతుంది. నడక మరియు ప్రగతి దానిద్వారానే సంభవిస్తుంది. ప్రతిభను పరిష్కరించుకోవటానికి కూడా అదే చేయవలసివుంటుంది. వ్యాయామశాలలో అభ్యాసము చేయకుండా వస్తాదు ఎలా తయారవుతాడు? సైనికులకు అనేకరకములైన కఠిన అభ్యాసములు రోజంతా చేయవల్సివుంటుంది. నదీప్రవాహము ఎన్నో పెద్దపెద్ద ఱాతిబండలను దాటుకుంటూ ముందుకు సాగుతుంది. దాడిని ఎదుర్కొనుటకు యుద్ధరంగములో తన కౌశలమును ప్రదర్శించవలసి వుంటుంది. సుడులుతిరిగే నీటివేగమును చీల్చుకుంటూ నావను ముందుకు తీసుకెళ్ళేందుకు సాహసము చూపించిన ఏ నావికునకైనా ఆ విశిష్టత యొక్క గౌరవము ప్రదానము చేయబడుతుంది.

ప్రతిభను పరిష్కరించుకొనుటకు మొదటి షరతు తననితాను సరిదిద్దుకొనుట, దానికొరకు సోమరితనము మరియు నిర్లక్ష్యములతో ప్రథమంగా పోరాడవలసివుంటుంది. వీటి స్థానములో చాకచక్యముతో మంచిస్థితిలో వుండుటకు జాగరూకతను పాటించవలసివుంటుంది. నిరాశ, ఉత్సాహము లేకపోవుట, చింత, దుఃఖము లాంటి మానసిక దుర్గుణములతో ఎప్పటివరకు యుద్ధము చేయాలంటే వాటి స్థానములో ఆశ, ప్రసన్నత, ఉత్సాహము, నిశ్చింత, నిర్భయత్వము మరియు శిష్టతలాంటి సత్ప్రవృత్తులు పూర్తిగా ప్రతిష్ఠించబడేటంతవరకు.



ఇది నిరంతరము ధ్యానములో వుంచుకుని నిరంతరము అభ్యాసము చేస్తూ వుండవలసిన విషయము. ఈ అభ్యాసములో ఆగకుండా, ఓడిపోకుండా, నిరంతరము క్రియాన్వితముగా వుండాలి.

ప్రతిభ అనేది త్రివేణీ సంగమము లాంటిది. ఇందులో శారీరక ఓజస్సును, మానసిక తేజస్సును మరియు అంతరంగములో సన్నిహిత వర్చస్సును లేపి, ప్రేరణనిచ్చి, ప్రచండస్థాయికి చేర్చాలి. సంయమము నిలుపుకుంటే ఆరోగ్యమునకు గ్యారంటీ వుంటుంది. ఉపయుక్తమైన పని ఎంచుకుని అభిరుచి, ఏకాగ్రత, తత్పరతను జోడించినట్లయితే సాధారణమైన పనిలోకూడా ఈ అభ్యాసమువలన అధికాధికముగా బుద్ధిని, కుశలతను పెంపొదించుకోవచ్చు. దీనిమూలముగా శారీరక ఓజస్సు మరియు మానసిక తేజస్సు సంతోషముతో గర్వించదగిన స్థాయిలో లభిస్తాయి. సదాశయము పట్ల సఘనశ్రద్ధను ప్రదర్శించడమే వర్చస్సు. ఆదర్శవాదిత దీనినే ఆలంబనగా చేసుకుంటుంది. మరియు ఉత్కృష్ఠతకూడా ఇదిలేకుండా సంభవము కాదు. ఎవరి అంతరాళములో వర్చస్సు ప్రేరితమవుతుందో వారిలో శిష్టాచారము, సదాశయము, సజ్జనతలలో లోటు కనిపించదు. ఈ దివ్యత్వము ఎవరిలో ఎంత అంశలో వుంటే ఆయా రంగములలో వారు అంత ధన్యులౌతారు.

ఉచ్చస్తరీయ ప్రతిభయే బ్రహ్మతేజస్సు. దానినే బ్రహ్మవర్చస్సు అనికూడా అంటారు. దానిని ఎవరైనా కొంత భాగమైనా

పొందగలుగుతే, ఆ శరీరము సామాన్యమైనప్పటికీ తన చేతనాత్మక ప్రచండతతో అనుసరించదగిన, అభినందించదగిన ఎన్నో పుణ్యప్రయోజనములను సాధించగలదు. ఇందుకు బుద్ధభగవానుడే ప్రత్యక్ష ఉదాహరణ. ఆయన తన జీవనకాలములో లక్షలమంది భిక్షువులను, భిక్షుణిలను పరివ్రాజకులుగా మార్చి ప్రపంచమందలి మూలమూలలకు ధర్మచక్రప్రవర్తనకొరకు పంపించారు. వారు ఒకరిని మించి ఒకరు గొప్పగొప్ప సాఫల్యాలను పొందారు. అశోకుడు మరియు హర్షవర్ధనుడు ఆయన ప్రతిపాదనలతో ప్రభావితులై తమ విపులవైభవములను వారి ఆదేశానుసారము సమర్పణ చేశారు. ఆమ్రపాలి, అంగుళీమాలుడు మొదలైనవారు నికృష్టజీవితమును పరిత్యజించి, ఉత్కృష్టస్థాయికి తమను తాము కాయకల్పము చేసుకున్నారు.

చాణుక్యుని ఏకైక ప్రణాళిక భారతదేశముపై ఆక్రమణ చేసేందుకు సిద్ధపడిన ఆక్రమణదారులను, ఆతంకవాదులను వారివారి బిలములోకి తిరిగి వెళ్ళిపోయే పరిస్థితిని కల్పించింది. అనేకమంది అనుభవజ్ఞులు ఆయనకు సహాయకులయినారు. నలందా విశ్వవిద్యాలయమును స్థాపించుట మొదలు దానిని నడిపే వ్యవస్థ వరకు గల అన్ని బాధ్యతలను ఆ ప్రతిభావంతులే నిర్వహించారు. అయస్కాంత ఆకర్షణశక్తి సమానస్థాయిలో వున్నవారిని దగ్గరికి లాగి కలిపే పని చాలా సులభముగా చేస్తుంది.

మహామనా మాలవీయగారు ఆరంభములో సామాన్యమైన



న్యాయవాది మరియు సంపాదకులు. కానీ ఆయన ఎప్పుడు హిందూ విశ్వవిద్యాలయముయొక్క నిర్మాణసంకల్పమును తీసుకున్నారో దాదాపు 50 కోట్ల సంపద ఆయన ఇంతకుముందు పరిచయముకూడా లేనివారందరి చేత సమకూర్చబడింది.

అర్జునుడు పాతాళమునుండి గంగను పైకి తెచ్చి భీష్మునికి స్వచ్ఛజలమును త్రావించాడు. భీష్ముడుకూడా తక్కువేమికాదు. అంపశయ్యపై అసహనీయమైన వేదనను భరిస్తూకూడా మృత్యువుతో ఇప్పుడు నిన్ను ఆహ్వానించే తీరికలేదు అన్నాడు. మృత్యువు తిరిగి వెళ్ళిపోయింది. మరల ఎప్పుడు ఆయన ఉత్తరాయణపుణ్యకాలములో ముహూర్తము నిశ్చయించారో అప్పుడొచ్చింది. మనస్వులైన వారిముందు నియతికూడా తల ఒగ్గాల్సినదే. సావిత్రి -యమరాజు చేతిలోనుండి మృతుడైన తన పతిని పునర్జీవితుడ్ని చేసి తిరిగితెచ్చుకున్నది. దమయంతియొక్క నేత్రతేజస్సుతో వ్యాధుడు దహించబడుట సుప్రసిద్ధమే. గౌతమమహర్షి శాపముతో సాగరపుత్రు లందరికీ ఎటువంటి దుర్గతి పట్టినదో చరిత్ర చెబుతుంది.

రాణాసాంగా 80 తీవ్రమైన గాయాలతో పీడింపబడుతూ కూడా మృత్యుపర్యంతము శత్రువులతో పోరాడుతూనేవున్నాడు. వాల్టేయర్ ఆసుపత్రిలో మంచానపడివుండికూడా ఎంత గొప్పగొప్ప గ్రంథాలు వ్రాశాడంటే ఆయనయొక్కపురుషార్థమును చూస్తే ఆశ్చర్యము కలుగుతుంది. ప్రపంచ చరిత్రలో అనేకమంది కోటీశ్వరులను గురించిన ప్రస్తావన వున్నది. నిజానికి వారు అంత

యోగ్యత, సామర్థ్యము కలవారుకాకపోయినా, నియతి వారికి లెక్కలేనంత ఉత్సాహముతో తెలివితేటలు-సద్భావనలను ప్రసాదించి ధనకుబేరులుగా మార్చివేసింది. బాటా మొదలు టాటా, హెన్రీఫోర్డ్, రాక్ ఫెలర్ వరకు గొప్ప పేరు సంపాదించిన వారందరూ ఈ శ్రేణిలోకొస్తారు.

సర్దార్‌వల్లభాయిపటేల్‌ద్వారా తిరుగుబాటుదారులందరినీ తిరిగి భారతదేశములో విలీనముచేయుట అనే కార్యము సుసంపన్నము చేయబడింది. ఇది ఆయనయొక్క మహావ్యక్తిత్వముయొక్క మచ్చుతునకగా తెలుస్తుంది. బార్‌డోలీ సత్యాగ్రహములోకూడా ఆయన చమత్కారమును చూపించాడు. జపాన్‌గాంధీ అయిన కాగాబా ఒక మురికివాడలో సేవాకార్యమును ప్రారంభించి చివరికి జపాన్‌యొక్క పతితోద్ధారక రూపములో అద్భుత ప్రతిష్ఠను పొందాడు. బీహార్‌లో ఒకరైతు తన శ్రమశక్తితో తమ ప్రాంతములో మామిడిచెట్ల వెయ్యి ఉద్యానవనములు పెంచుటలో ఫలితము సాధించాడు.

ఇటువంటి ఉదాహరణలు తక్కువగా ఏమిలేవు. జరిగిపోయిన కాలములో ఇవి అనేకము, ఇప్పుడుకూడ అక్కడా ఇక్కడా పెద్ద ఫలితములను సాధిస్తున్న వారు కనిపిస్తూనే ఉన్నారు . ఇందులో వ్యక్తి విశేషత ఏమివుండదు. కానీ అతని పరిష్కృత ప్రతిభయొక్క చమత్కారము దృష్టిగోచరమవుతుంది. ఇది ప్రతివొక్కరికీ సంభవమే. అవసరమేమిటంటే నిజమైన లక్ష్యశుద్ధి వుండాలి. దానికొరకు ప్రణాళిక వేసుకుని నిరంతర ప్రయత్నము



మొదలుపెడితే సాధించలేనిదేమివుండదు.

## 7. పెద్ద పనులకు వరిష్ఠ ప్రతిభలు

బలమైన కోటలను భేదించాలంటే అష్టధాతువులతో తయారయిన ఫిరంగులలో నింపబడిన ఫిరంగి గుండ్లే పనిచేయగలుగుతాయి. పర్వతములను నేలమట్టము చేయుటకు డైనమైట్లను ప్రయోగించాలి. పట్టాలుతప్పిన రైలును పైకి లేపాలంటే చాలా శక్తివంతమైన క్రేన్ మాత్రమే అనుకున్న పనిని పూర్తిచేయగలదు. కఠినమైన యుద్ధములను గెలవాలంటే ప్రవీణులైన, బాగా శిక్షితులైన దుస్సాహసవంతులైన సేనాపతులే విజయశ్రీని చేపట్టగలరు. ఇటువంటి పెద్దపెద్ద పనులకు చిన్నచిన్న సాధనాలను వుపయోగించడము నిరర్థకము.

కత్తియొక్క వేటును భరించాలంటే ఖడ్గమృగము తోలుతో తయారయిన డాలుకుమాత్రమే సాధ్యము. వేలటన్నుల బరువును జలయానముద్వారా తరలించాలంటే చిన్నచిన్న పడవలు సరిపోవు. భయంకరమైన అగ్నిజ్వాలలను నియంత్రించాలంటే పెద్ద అగ్నిమాపకయంత్రమే కావాలి. ఎత్తుపల్లాలున్న ప్రదేశాలను సమతలము చేయాలంటే బుల్డోజర్ లేకపోతే పని సాధ్యపడదు. ఊబిలో కూరుకుపోయిన ఏనుగును బయటకు లాగాలంటే అంతకంటే పెద్ద ఏనుగు మాత్రమే దానిని బయటికి తీయగలుగుతుంది. క్రొత్తక్రొత్త నగరముల, పెద్ద ఆనకట్టల

నమూనాలు తెలివితేటలు కలిగిన వరిష్ఠ ఇంజనీర్లుమాత్రమే తయారు చేయగలరు.

పెద్ద కార్యక్రమముల బాధ్యత అసాధారణ ప్రతిభావంతులకుమాత్రమే అప్పగించబడుతుంది. బరువులు మోయగల సామర్థ్యము కంచర గాడిదలు, మేకలకు కూడా వుంటుంది. కానీ వాటి వీపుమీద ఏనుగు అంబారీని పెట్టలేముకదా! **వెయ్యి కుందేళ్ళు కలిసినా ఒక చిఱుతకంటే వేగముగా పరిగెట్టలేవు.** పెద్ద పనులకు పెద్దవారినే వెతుక్కోవాలి.

ఈనాడు చాలా గందరగోళాలు జరుగబోతున్నాయి. శతాబ్దములనుండి పేరుకుపోయి క్రుళ్ళి దుర్గంధము కొడుతున్న చెత్తని తొలగించి పారవేయవలసివున్నది. ముళ్ళచెట్లతో నిండిన అడవి స్థానములో సురమ్యమైన ఉద్యానవనమును నిలబెట్టడము అంత తేలిక కాదు. దుమ్ముతో నిండిన లావా వలె మండుతున్న ఎడారులను జనావాసయోగ్యమైన పచ్చని ప్రదేశాలుగా మార్చవలసివున్నది. కానీ ఇందుకొరకు తీక్షణమైన తెలివితేటలను ప్రదర్శించి విరివిగా సాధనాలను సమకూర్చుకోవాల్సిన ఆవశ్యకత వున్నది. సముద్రమును లంఘించి సంజీవనీమూలికలతో కూడిన పర్వతాన్ని పెరికి తీసుకొచ్చే చమత్కారము హనుమంతుడుమాత్రమే చేయగలడు. అన్ని వానరములు అటువంటి సాహసము చేయలేవు. ఆసురీసామ్రాజ్యమును ధ్వంసము చేసి సత్యయుగమునందలి రామరాజ్య వాతావరణమును తయారుచేయటానికి పెద్దపెద్ద



ప్రణాళికలు, అవసరమైన సాధనాలు సమకూర్చుకోగల శక్తియే చేయగలదు. సాధారణజనసామాన్యమునుండి ఇటువంటిది ఆశించకూడదు. సముద్రజలాన్ని పానము చేసే సవాలు అగస్త్యుడే స్వీకరించగలడు.

ఈనాడు అనౌచిత్యమనే వరదను ఆపి, ఊబితోనిండిన ప్రదేశాన్ని మధువనంగా మార్చాలనే సమయముయొక్క సవాలు ముందున్నది. వినాశముయొక్క తాండవమును ఆపి వికానముయొక్క ఉల్లాసభరిత సరంజామాను సమకూర్చుకోవడము ఇటువంటిదే. కందకములోని మెరకపల్లములు సరిచేస్తేనే సరిపోదు, దాని స్థానములో ఒక ఎత్తైన స్మారకము నిర్మించగలిగే పరాక్రమము కూడా చూపించాలి. దీనిన తిరగబడిన ప్రవాహదిశను తిరగత్రిప్పి సరిచేయుట అనికూడా చెప్పవచ్చును. ఇలా మానవుడు అసంభవమును సంభవంగా చేసి చూపిస్తున్నాడు. కానీ దీనికొరకు కటిబద్ధులగుటయేకాక తమని తాము శక్తిసంపన్నులుగా మార్చుకొని చూపించడము పరాక్రమముయొక్క రెండవపని. యుగపరివర్తన యొక్క ఈ విషమసమయములో అంధకారముతో నిండిపోయిన తమస్సును స్వర్ణిమ కిరణములతో కూడిన అరుణోదయముతో కలపవల్సివున్నది.ఇది జరగనున్నది. చివర మరియు మొదలుయొక్క సమన్వయమైన సంధికాలము ఎప్పుడో ఒకసారే వస్తుంది. దానికొరకు యుగాల తరబడి ఎదురుచూడవల్సి వుంటుంది. ఈరోజులలో ఇటువంటిదే జరుగబోతోంది.

విపత్తులనే కారుమేఘాలు అన్నిదిశలనుండి భయంకరమైన గర్జనలు చేస్తున్నాయి. జరుగుతున్నదానిని చూస్తే విపత్తుల సంకేతాలే కనబడుతున్నాయి. దుర్బుద్ధి చివరి దశకు చేరుకుని దుర్గతిని నుదుటిరాతగా మార్చింది. ప్రవాహము వేగవంతము చేయడము సులువే, కానీ దిశమళ్ళించి సృజనాత్మక దిశవైపు ప్రణాళికాబద్ధముగా వినియోగించగలిగే సామర్థ్యము విశ్వకర్మనుండే ఆశించగలము. అటువంటివారి కొరకు దశదిశలనుండి పిలుపు వినవస్తోంది. వారిని వెతుకుటకు లేక కొత్తగా మూసలో పోసి తయారు చేయుటకు సమయము తహతహలాడుతోంది. పెద్దవారుకూడా లేకుండా పెద్దపనులు ఎలా చేయగల్గుతారు?

ప్రశ్న విశేష క్షేత్రములలో వున్న పరిస్థితులనుండిగానీ, సముదాయములనుండి నివృత్తిపొందుట గురించిగానీ కాదు. సాధనములు సమకూర్చుకోలేని అభావ అనివార్య పరిస్థితులను దూరముచేయుట గురించి కూడా కాదు! మన ముందున్న అతి కఠిన కార్యము ఏమనగా ప్రపంచమంతా వ్యాపించి మానవ సముదాయముపై ఆవరించియున్న ఆలోచనావికృతులను రూపుమాపడము ఎలా? ఈ పనిని కొంతవరకు రచనలు, ఉపన్యాసములు మరియు ప్రచారసాధనాలద్వారా చేయగలము. అదికూడా చాలా నెమ్మదిగా జరుగుతుంది. కానీ దీనికంటే ముఖ్యమైనది మానవుని ఆలోచనలలో లోతుగా దిగిపోయిన భ్రష్టత ఎలా దూరం చేయాలి మరియు దాని ఫలితముగ వచ్చిన



దురాచరణల క్రమములయొక్క ఉద్గమస్థానమును ఎలా మూసివేయాలి అనేది. ధూర్తత ఈరోజులలో ఎంతవరకు వెళ్ళిందంటే అది న్యాయపరమైన దండవ్యవస్థ మొదలుకొని ధర్మోపదేశస్థాయిలో వున్నవారి నీతి, మర్యాదలనుకూడా వెక్కిరిస్తోంది. సదాశయములను పెద్ద గొంతుకతో సమర్థించేవారుకూడా క్రొత్తక్రొత్త ముఖములు మార్చి కర్మలను-కుకర్మలుగా రూపొందించగలిగే నీచప్రణాళికలను రచిస్తూవుంటేవారికి ఎవరు నచ్చజెప్తారు? మెలకువగా వున్నవాడిని ఎవరు లేపగలరు? నిద్రనుండి మేల్కొనవలసిన అవసరము గురించి ఎలా నచ్చజెప్తాము? ప్రచారమాధ్యమాలు వాటి విశ్వసనీయతను పోగొట్టుకుంటున్నాయి. ఉపదేశము చెప్పినవాడే సరిగ్గా వ్యతిరేకంగా ఆచరిస్తే వాడికి ఏవిధంగా, ఎలా అర్థమయ్యేలా చెప్పగలము. అతని మాటలను ఎవరైనా ఎందుకు, ఏ ఆధారము మీద, ఎంతవరకు విశ్వసిస్తారు?

ఇందుకు ఉపాయము ఒక్కటే వున్నది. ఎటువంటి నూతన విశిష్టతలతో ప్రతిభావంతులు పైకి రావాలంటే వారు తమ వ్యక్తిగత ఆదర్శఆచరణల ద్వారా సరైన మార్గములో వెళ్ళడం వల్ల ఏ విధముగాను నష్టపోము, అది అసంభవము కాదు, అవ్యవహారమూ కాదు అని నిరూపించాలి. ఖచ్చితమైన ఉదాహరణలు ముందు పెట్టడమే మిగిలిన ఒకే ఒక ఉపాయము. దీని ఆధారముతో ఆదర్శములను అమలుపరచటానికి జనులను ఒప్పించి ప్రోత్సహించవచ్చు. దొంగలు, జూదరులు, పనికిరానివారు,

వ్యభిచారులు, మత్తుపదార్థములకు బానిసలైనవారు, అనాచారపరులు తమ మాటలు, చేతలలో ఏకతను నిరూపించుకుంటూ అనేకులను తమతోపాటే కలుపుకొనుటకు ఒప్పిస్తూవుంటే ఆదర్శాలను అనుసరింపజేయు విధముగా వ్యక్తులను ఒప్పించుట పెద్ద కష్టమేమి కాదు.

ప్రాచీనకాలములో ఋషులు ఇటువంటి సజీవ ఉదాహరణలే ముందుంచేవారు. తమని తాము ఉన్నత ఆదర్శములకు అనురూపముగా మార్చుకుని ఆచరణలో ఎన్ని కష్టములున్నా సాధించే క్రమమునే తపశ్చర్య అంటారు. వశిష్ఠుడు కావచ్చు లేక విశ్వామిత్రుడు కావచ్చు, చరకుడు కావచ్చు లేక యాజ్ఞవల్క్యుడు కావచ్చు. అందరూ సమయానుసారము కొన్ని క్రొత్త పరిశోధనలు చేసి వాటిని స్వయముగా తమమీదే ప్రయోగము చేసుకుని వాటి ప్రామాణికతను నిరూపించి మొత్తము సమాజమునకు లాభమును చేకూర్చారు. ఈ ఆధారముగానే బుద్ధుడు కూడా అవతారమని చెప్పబడ్డాడు. ఈ ప్రక్రియయొక్క గీటురాయిమీద నడిచిన గాంధీగారు జాతిపితగా గౌరవింపబడ్డారు. ప్రస్తుత కాలములో వున్న సమస్యలు కూడా యుగప్రతిభలనుండి ఇటువంటి సమాధానాన్నే ఆశిస్తున్నాయి.

ప్రతిభావంతులు రెండువిపరీత దిశలలో యుద్ధము చేయుట నేర్చుకోవాలి. అందులో ఒకటి - దుష్ప్రవృత్తుల ఉన్మూలన రెండవది సత్ప్రవృత్తుల సంవర్ధన. ఈ ప్రయత్నాలకు శుభారంభము తమ వ్యక్తిగత జీవితమునుండే ప్రారంభించి



కుటుంబములో వ్యాపింపజేయాలి. దీనితరువాత చుట్టుప్రక్కలవారికి, స్వజనులకు-సంబంధీకులకు, దగ్గరగావుండే పరిచితులకు అందరికి మనము చూసిన ప్రకాశమును పంచి లాభాన్వితులను చేస్తే దీని ప్రభావము మన పరిచయక్షేత్రము లన్నింటిలోను కనిపిస్తుంది.

మన స్వభావములో ఎటువంటి అలవాట్లు సమ్మిళితమై ఉన్నాయంటే అవి బాధ పెట్టవు కాని కఱ్ఱకు అంటిన చెదవలే మనల్ని నిరంతరము బోలుచేస్తూవుంటాయి. వీటినుండి తప్పించుకోవడానికి ప్రయత్నాలు మన ^నుండే ప్రారంభించాలి. అన్నింటికంటే చెడ్డది, ఎక్కువ వ్యాపించియున్న దురలవాటు - బద్ధకము. దొంగతనాలు ఎన్నోరకాలు వుంటాయి, కానీ స్వయంగా మనకు ఇంకా మనతో వున్నవారికి ఎక్కువ హాని కలిగించేది , పనిదొంగతనము. దీనివల్ల మనము హాయిగా వున్నాము, ఆనందంగా రోజులు గడిచిపోతున్నాయి అనిపిస్తూవుంటుంది. కానీ నిజానికి ఈ దురలవాటు కారణంగా మనిషి రోజురోజుకి పనికిరానివాడుగా, అయోగ్యునిగా, సహనము లేనివాడిగా, అశక్తుడిగా అయిపోతూవుంటాడు. ప్రగతియొక్క సమస్త సంభావనలు, బద్ధకస్తుడికి దూరమునుండి నమస్కారము పెట్టి వెనుతిరిగి పోతాయి.

చెమటయొక్క ప్రతిబిందువు ముత్యమువంటిదే అని అర్థము చేసుకోవాలి. జీవితముయొక్క అమూల్యమైన శృంఖల, క్షణములయొక్క చిన్నచిన్న కణములన్నీ కలసి తయారైనది.

సమయము యొక్క విలువ తెలుసుకుని అందులోని ప్రతిక్షణము అత్యంత విలువైనదిగా భావించి, క్రమబద్ధ ప్రణాళికతో వుపయోగించే విధానము తెలిసినవాడు చాలా గొప్పవాడవుతాడు. ఎవరైతే బద్ధకము, నిర్లక్ష్యములతో రోజులు గడుపుతూవుంటారో వారు నెమ్మదిగా సోమరిపోతులై జీవితాన్ని అలా-అలా మృత్యువు వచ్చేంతవరకు ఏలాగోలాగ గడుపుతారు. ప్రతిభాపరివర్ధన యొక్క లాభమునుండి వంచితులైన తరువాత వారికి ఇంక ఏమి లభిస్తుంది? ఇటువంటి దుర్ఘటనలు మీకు కానీ, మీకు కావల్సినవారి జీవితములో కానీ సంభవించకుండా చూసుకోండి. దీని గురించి విశేష సతర్కముగా ఉండండి. దీర్ఘకాలము కఠినమైన, బరువైన పనులుచేసేవారు మధ్యమధ్యన కొంత నిదానిస్తారు. అది తప్పదు, కానీ కొంతసేపు పనిని లేక మనస్సుని మార్చుకుంటే అలసట తగ్గుతుంది. హృదయము పుట్టిందిమొదలు మృత్యువువరకు కొట్టుకుంటూనేవుంటుంది. ఈ అవధిలోనే అది కొంత విశ్రాంతినికూడా తీసుకుంటుంది. మనము పని, విశ్రాంతి మధ్యలో ఇటువంటి సరియైన ప్రణాళికే వేసుకోవాలి.

బాధ్యతకొరకు క్రమబద్ధమైన వ్యవస్థను ఏర్పరచుకోవడము అనేది వ్యక్తియొక్క దూరదృష్టి, వివేకశీలత, కార్యకుశలత యొక్క ఉచ్ఛస్తరీయ ప్రామాణికతను తెలుపుతుంది. పరిశ్రమల, కార్యాలయములయొక్క అభివృద్ధి మేనేజర్ యొక్క యోగ్యత పైనే ఆధారపడివుంటుంది. ప్రభుత్వాలు ప్రాంతమును రక్షించేవాడిని గవర్నర్ అని పిలుస్తారు. ఆంగ్లేయుల పరిపాలనలో



భారతదేశపు ప్రధాన వ్యవస్థాపకుడిని గవర్నర్ జనరల్ అనేవారు. అతని పదవి చాలా వున్నతమైనది. సూపరింటెండెంట్ అనే పదముకూడా ఇటువంటి అర్థమునే సూచిస్తుంది.

మహత్వపూర్ణ సఫలతలు ఎవరికి, ఎక్కడ లభించినా వారు వ్యవస్థాతంత్రములో ప్రధాన భూమికలో వుంటారు. సేనాపతుల కౌశలము వారి రణనీతిని బట్టే గణింపబడుతుంది. ప్రణాళికాబద్ధ క్రమము తయారయితేనే విశాలమైన నిర్మాణ కార్యము జరుగుతుంది. శ్రమను, శ్రామికులను, సాధనాలను సరిపడినంత సమకూర్చుకున్నా ఆశించిన స్థాయిలో అభీష్టఫలితము వస్తుందనే నమ్మకము లేదు. ఉన్నదీ అంటే ఈరోజు లభించిన సాధనములను ఎంత సదుపయోగము చేశావు అనేదానిమీద ఈ సంభావన ఆధారపడియున్నది. చేతిలో వున్న పనికి అనుకూలతలను, ప్రతికూలతలను పరిశీలించి అన్ని గందరగోళాలను, సమస్యలను ఎంత గంభీరంగా, యదార్థదృష్టితో గమనిస్తాము అనేదానిమీద ఇది ఆధారపడివున్నది. సమయము ఉండగానే సమస్య నుండి బయటపడటానికి ఎటువంటి పద్ధతిని అవలంబించాలి అనే నిర్ణయము తీసుకోవాలి. సాఫల్యము ఇటువంటి తేజస్వులనే వరిస్తుంది. తను తీసుకున్న బాధ్యతకొరకు వెట్టిచాకిరీ చేసేవారు శ్రామికులని చెప్పబడుతారు. వ్యవస్థాపక లాభము వారికి లభించదు. పరిపూర్ణ ఇష్టము, ఏకాగ్రతతో కూడిన మనోయోగము, సముచిత ఉత్సాహము మరియు ముందుకు వెళ్ళడానికి అనవరత శ్రమము కలిస్తేనే ఇటువంటి స్థితి

నిర్మించబడుతుంది. పెద్ద పనులు సాధించబడతాయి. ప్రయత్నకర్త సాధారణమైన సాధనాలతో, సాధారణ యోగ్యత కలవాడైనా కావచ్చు. అటువంటివారు ప్రతికూల పరిస్థితులకు భయపడరు. వాటిని అనుకూలముగా మార్చుకోవడానికి సంపూర్ణశక్తిని వినియోగిస్తారు. ఇటువంటివారే నేతృత్వము వహించగలుగుతారు. కాని ఎత్తైన కుర్చీలో ఉన్నతపదవిని పొందటానికి అర్హత లేని నర-వానరులుకూడ తహతహలాడతారు.

నిజజీవితములో ప్రతిభను పరిష్కరించుకొనే శుభారంభము బద్ధకము, నిర్లక్ష్యములకు స్వస్తిచెప్పటంతో ప్రారంభించాలి. చిన్న పనులు సహాయకులకు అప్పగించి పెద్దవైన, కఠినమైన, బరువైన పనుల బాధ్యతను తమ భుజములపై వేసుకోవాలి. తేలికైన పనులను వెతుక్కుని ఏదోవిధంగా కాలక్షేపము చేస్తూ సమయము గడిపివేయడము అనేది మనుష్యులకు అలవాటుగా మారిపోయింది. తనవంతు పనితోపాటు మొత్తము క్షేత్రములోని అన్ని భాగముల అవసారలను ఎవరు ధ్యానములో వుంచుకొని దానికి సంబంధించిన వ్యక్తులకు అవసరమైన మార్గదర్శనము పరామర్శ రూపముగా నమ్రతతో తెలుపుతారో నిజానికి వారే నిజమైన సూత్రసంచాలకులుగా అర్థము చేసుకోవాలి. ఇటువంటివారు అహంకారులు, కోపదారులు కారు. ఆదేశాలు కూడా ఇవ్వరు. తమ ప్రస్తావనను వారు ఎలా ముందుంచుతారంటే అందులో వారి అహంకారముకానీ, విశేషజ్ఞులము అనే భావన కానీ, ఇతరులపై దోషారోపణలు కానీ వుండవు. సత్పరామర్శలనే



కాదు, తిరస్కరణతో కూడిన ఆదేశాలనుకూడా ఎవరూ పాటించరు. ఎందుకంటే అందులో ఇతరుల స్వాభిమానము దెబ్బతింటుంది.

గానుగెద్దు తన పరిధిలోనే నిరంతరము పని చేస్తువుంటుంది. తన చుట్టువున్న ప్రదేశమును గురించి ఆలోచన చేయగలిగేవారే విశేష వ్యక్తులు. చేయబోయే వాటినిగురించి ఊహలు అల్లుకుంటూ చదరంగములోని పావుల వలె సతర్కముగా పందెము గెలవటానికి ఎత్తులువేస్తూవుంటారు. వ్యవస్థను ఇటువంటివారే స్థాపించగలరు. వారు తమ పనేకాదు, మొత్తము క్షేత్రముయొక్క సునియోజన చేయగలిగే సామర్థ్యము కలిగి, రాబోయేరోజులలో అధిక వున్నతస్థాయి పనుల భారాన్ని వారికి అప్పగించగలిగే సామర్థ్యము సాధించి చూపిస్తారు. వ్యావహారికక్షేత్రములో ధర్మాత్ములు అని వీరినే అంటారు. అహింస, సత్యము, బ్రహ్మచర్యము మొదలైన దార్శనిక నైతిక సద్గుణములు పైన చెప్పిన ప్రథమకక్ష్యలో ఉత్తీర్ణత పొందినతరువాతనే సఫలతాపూర్వకముగా సాధించగలరు. నిజజీవితము వుత్సాహపూర్వక సక్రియత పొందుటతో ఆరంభమవుతుంది. అప్పుడు కుటుంబంలో ప్రతిభాశీలురద్వారా వ్యవస్థకు సంబంధించిన ప్రగతి ప్రయోగములు చేయడము సరళమౌతుంది. పరివారములోని సదస్యులతో నిరంతరము సంపర్కము వుంటుంది. వారితో ఆత్మీయతతోకూడిన బంధము వుంటుంది. అందువలన వారిని అనుశాసనములను పాటించుటకొరకు విజ్ఞప్తి లేదా ఆజ్ఞలద్వారా చక్కని రీతిలో

సునియోజితము చేసుకొనవచ్చును. ఇదే అభ్యాసమును ఎప్పుడైతే తన వృత్తి లేదా సమాజక్షేత్రములో ప్రయోగిస్తామో అప్పుడు ఆ క్షేత్రములో ఇంతకంటే గొప్ప సాఫల్యములు, సమాజశ్రేయస్సు అధికముగా లభిస్తుంది. ఇంకా వ్యక్తిత్వములో ప్రతిభాపరివర్ధనము యొక్క లాభము కూడా అనవరతరూపములో అందుతూనేవుంటుంది.

## 8. ఉత్కృష్టతతో సంబంధము పెట్టుకుని, ప్రతిభ యొక్క అనుదానాలు పొందండి

ప్రతిభ అనేది ఏవరి కొరకు ఆకాశము నుండి వూడిపడదు. దానిని ప్రయత్నపూర్వకముగా మనోబలముద్వారానే సంపాదించుకోవాలి. ఇప్పటివరకు ప్రతిభాశీలుర ప్రగతిక్రమముపై ఒక్కసారి దృష్టిసారిస్తే ఒక సత్యము తెలుస్తుంది. అదేమిటంటే తాము చేపట్టిన పనిని ఉల్లాసముతో ఉరకలువేస్తూ, మానసిక ఏకాగ్రతతోపాటు తన్మయత్వమును జోడిస్తూ, పురుషార్థమును తన ప్రతిష్టకు సవాల్‌గా స్వీకరిస్తూ అవరోధములను దాటుకుంటూ, ప్రతికూలతలను అనుకూలతలుగా మార్చుకుంటూ తమ ప్రఖరతను చాటుకుంటారు. సఫలతలు దీని ఆధారముగానే లభిస్తాయి. సాఫల్యము పొందిన పిమ్మట ఉత్సాహము ద్విగుణీకృతవౌతుంది. రెట్టించిన ఉత్సాహముతో పనిచేయాలనిపిస్తుంది. ఇటువంటి ప్రయత్నాల వల్లనే ప్రతిభ



వికసించి, పరిపక్వమౌతుంది. ఉత్కర్ష ఇదే. అభ్యుదయముయొక్క శ్రేయస్సు దీని ఆధారముగానే గుర్తింపబడుతుంది. 21 వ శతాబ్ది ప్రతిభావంతులకు ఆటస్థలమవుతుంది. వీరు అసంభవము అనిపించేవి చేయలేకపోయినా, కష్టసాధ్యమైనవాటిని చేసి చూపించగలుగుతారు.

గాలి - వాటముగా వుంటే గతి అనాయాసముగానే తీవ్రమవుతుంది. వర్షాకాలములో నాటిన విత్తనములు సహజంగానే అంకురించి, ఆ అంకురము మొక్కలరూపములో చిగురించటానికి ఎక్కువ సమయము పట్టదు. వసంతములో స్త్రీజాతికి చెందిన ప్రాణులు గర్భధారణకు సిద్ధముగా వుంటాయి. కిశోరావస్థను దాటుతూవుండగా తోడుకావాలనే కోరిక అనాయాసముగా పెరుగుతుంది. వాతావరణములోని అనుకూలతలనుబట్టి ఆవిధమైన ప్రయత్నము శీఘ్రగతిని పొందుతుంది, సాధారణముగా సఫలతకూడా పొందుతుంది.

దివ్యదర్శుల అంతఃస్ఫురణ ఆధారముగా అనుభవపూర్వకంగా పరివర్తనకు ఇదే సరియైన సమయమని చెప్పారు. నవయుగ అరుణోదయమునకు ఇంక ఎక్కువ ఆలశ్యములేదు. జనమానసములలో వర్తమాన అవాంఛనీయతలపట్ల అసహ్యము మరియు రోత కలిగి ఆ వ్యాకులత, ఆకులత, ఆతురతమూలముగా తమ దిశను ఎటునడచుటవలన బాధలనుండి ముక్తి లభించి హాయిగా గాలిపీల్చుకునే అవకాశము దొరుకుతుందో అటువైపు

త్రిప్పుకుంటున్నాయి. దానితోపాటు విశ్వవాతావరణము కూడా అనౌచిత్యమును తిరగవేసి ఔచిత్యమును ప్రతిష్ఠించుటలో ఇంక జాగుచేయరాదు అని నిర్ణయము తీసుకున్నది. గందరగోళము చేసే ఈనాటి పరిస్థితుల ఆవశ్యకతను గమనిస్తే నియతి అవధారణ-సదాశయముల జ్ఞానగంగ అవతరణ ఇప్పుడే జరగాలి అనేది సునిశ్చితము అని తెలుస్తోంది.

దుష్టరావణుని అంతము జరగాలి అంటే ఇద్దరు తాపసులైన యువకులే ఆ విశాల సమూహమును ఎదుర్కొనుటకు సమర్థులు అయినారు. దురాత్ముడైన హిరణ్యకశ్యపుడు ఓడి ప్రహ్లాదుని సమయము ప్రారంభమైనది. సమయము ఆసన్నమైనప్పుడు దిగ్భ్రాంతిని గొలిపే దట్టమైన అడవికికూడా చిన్ని అగ్గిరవ్వ దావానలమై నష్టమును కలిగిస్తుంది. భయమునుగొల్పే తాడకను రాముడు, పూతనను కృష్ణుడు చిన్నప్పుడే నేలకూల్చారు. మహాకాలుని సంకల్పము ప్రకారము యుగపరివర్తనము ఈరోజులలోనే జరిగితే ఎవరు ఆశ్చర్యపోనవసరములేదు.

సమీపభవిష్యత్తులో కొన్ని సునిశ్చిత సంభావనలు ఎలా వున్నాయంటే ఆ పనిచేసినవారు కచ్చితంగా విజయులవుతారు. అర్జునుడువలె నియతిద్వారా ముందే చంపబడినవారిని హతము చేసి శ్రేయస్సు, ప్రేయస్సు అనే రెండు లాభములను పొంద గలుగుతారు. ఈ వాతావరణములో ప్రతిభాపరివర్ధన అనే ఇంకో లాభముకూడా ప్రాప్తిస్తుంది. దాని ఆధారముగానే మూర్ధన్య(శ్రేష్ఠ) యుగశిల్పులుగా గుర్తింప బడతారు.



చలికాలములో దోమలు, ఈగలు ప్రకృతి ననుసరించి అంతమైపోతాయి. అలానే రాబోయేరోజుల్లో ప్రబలే దుష్ప్రవృత్తులు అధికశాతము వాటికవే నశిస్తాయి. అంధవిశ్వాసము, మూఢాచారములు, ఆడంబరాలు, గ్రుడ్డినమ్మకాలు అనేవి దూరదృష్టితో కూడిన వివేకశీలత వుదయించగానే, గుడ్లగూబలు చెట్టుతొఱ్ఱల్లో దూరినవిధంగా తొఱ్ఱల్లో దూరిపోతాయి. సంగ్రహించేవాడు అపవ్యయము చేసేవాడు ఈరోజు ఎంతో గొప్పలు ప్రదర్శిస్తున్నాడు, ఇతనికి తరువాత గొప్పలుతప్ప ఏమి మిగలదు. అప్పుడు సంగ్రహించేవారు, బద్ధకస్తులు, అత్యాశాపరులు వీరందరికీ భాగ్యవంతులగుటకు వీలు లభించదు. ఇంతకంటే పెద్ద విషయము ఏమిటంటే చిరకాలము నుండి వుపేక్షింపబడుతున్న నారీజాతి తిరిగి తన గౌరవమును పొందుటయేకాక, నరునికి మార్గదర్శనము, నేతృత్వము చేసే గౌరవమును కూడా పొందుతుంది. పీడింపబడుతున్న వెనుకబడిన గ్రామాలు ముందుకు వచ్చి ఏ సౌకర్యాలకొరకు అందరూ తమ ప్రదేశములను వదిలి పట్టణాలకు పరుగిడుతున్నారో, అటువంటి అన్ని సౌకర్యాలతో సుసంపన్నమవుతాయి. ఔచిత్యము వికసించే మార్గము సుగమమౌతుంది. సమ్మానము వైభవమునకుగాక, ఆదర్శములకొరకు-సాహసమును చూపగలిగే వర్చోవంతులకే లభిస్తుంది. కపటత్వము యొక్క దట్టమైన పొగ మంచు ఎంత దట్టంగా వున్నప్పటికీ, రాబోయేరోజులలో ఎక్కువసేపు కాలు నిలపలేని పరిస్థితి వస్తుంది.

ఈ తథ్యములను విశ్వసించి ఎవరు తదనురూపముగా తమ గతివిధులను మార్చుకుంటారో వారు అన్నిరకాల లాభం పొందుతారు. నేటి దృష్టికోణము దేనిని నష్టపోయేవిధంగా వున్నది అని చెబుతున్నదో, హాస్యాస్పదమని అంటున్నారో రేపు ఈ స్థితి వుండదు. లోకులు వాస్తవికతను తెలుసుకుని సమయము ఉండగానే తమ భ్రాంతులను మార్చుకుంటారు.

ప్రాణశక్తిగల, జాగృతవంతులను ఈరోజులలో యుగచేతన అనుప్రాణితము చేయకుండా వదలదు. ఒకేవిధమైన జీవితముతో విసుగు వుత్పన్నమయి అంతరంగములో సముద్రమంథన మంతటి గందరగోళము జరుగుతుంది. అటుపిమ్మట సమయానుసారము అవసరమైనది, ఇష్టమైనది ఏదో చెయ్యాలనే తపన మొదలవుతుంది. పాము సమయము రాగానే కుబుసము విడుస్తుంది. ఇది సరిగ్గా ప్రాణవంతులు, ప్రజ్ఞావంతులు కుబుసము విడిచే సమయము. తమ సమగ్ర సామర్థ్యమును కూడదీసుకుని, భావిక్రియాకలాపాలలో అనుకరణీయ-అభినందనీయతత్త్వములు సమ్మిళితమై వుండేవిధంగా దృష్టికోణమును మార్చుకోవాలి. అంతరాళములో ఉత్కృష్టమైన కోరికలు, క్రియాకలాపాలలో, పద్ధతులలో సరిక్రొత్త మార్పులు తెచ్చుకోవాలి. అవి యుగశిల్పులకు కూడా ప్రేరణాప్రదమై వుండేవిధంగా చూసుకోవాలి. ఆదర్శములకు ప్రాముఖ్యత నివ్వాలి. చుట్టుప్రక్కలవారు, బంధువులు ఏమి అంటారో అని ఆలోచించవద్దు. ప్రహ్లాదుడు, విభీషణుడు, భరతుడు, మీరా



మొదలైనవారు కుటుంబ సభ్యుల ఉద్దేశ్యములకు కాక, ఆదరృముల అనుశాసనములను తమవిగా చేసుకున్నారు. ఉచ్చస్తరీయ సాహసము ప్రకటీకరించుటకు ఇదే కేంద్రబిందువు. దానితోనే జీవితమును శ్రేయోసాధనతో ఓతప్రోతము చేసుకుని చూపించాలి. ఈ ప్రయోజనములు, సంయమము మరియు అనుశాసనములను పాటించాలని అభిలషిస్తాయి. సాధారణ క్రియాకలాపాలు వాలుని అనుసరిస్తాయి. నీరు పల్లము వైపుకే ప్రవహిస్తుంది, పైనుండి క్రిందికి దొర్లుతుంది. ఉత్కృష్టతను పొందాలంటే శూరవీరులంతటి సాహసము చూపించాలి. ఈ అవకాశాన్ని కనుక వదులుకుంటే మళ్ళీ ఇంతటి అవకాశము జీవితములో రాదు.

ఎప్పుడైతే మేఘమండలము నలువైపులా దట్టంగా కమ్ముకుంటుందో అపుడు మెఋపులతో కూడిన గర్జనలు చేస్తుంది. అప్పుడు వ్యవసాయదారుల మనస్సులు ఆశ-ఉత్సాహములతో నిండి ఆనందముతో గంతులువేస్తాయి. ఇంద్రుని వజ్రాయుధము వంద-వందసార్లు వంగి వాటికి నమస్కారము చేస్తుంది. చీకటితో నిండిన ఆకాశము ప్రకాశముతో నిండి, నెమళ్ళు నాట్యము చేస్తాయి, కోయిలలు కుహూగానము చేస్తాయి. పచ్చదనము వాటికోసము పచ్చని తివాసీ పరచి నవ్వుతూ ప్రతీక్షిస్తూవుంటుంది. మేఘముల పొందుకు ఆహ్వానిస్తాయి. కారణము వెతుకగా ఏమి తెలిసిందంటే అవి ప్రోగుచేసిన జలరాశిని ఒకచోట చేర్చి తమని తాము అతి వినమ్రముగా మార్చుకుని ఆ రాశిని భూమిమీదకు

వెదజల్లుతున్నాయి కనుక.

ప్రతిభాపరివర్ధనకు అనేక ప్రచండమైన ఉపాయములు ఉన్నాయి. వాటిని ఆతంకవాదులు, అనాచారులు సొంతము చేసుకుని ప్రేత-పిశాచాల వలె అనేకులను భయభీతులను చేస్తున్నారు. కానీ స్థిరత్వము, ప్రశంసలు సౌమ్యతను సొంతము చేసుకునివున్న ప్రతిభావంతులకే లభిస్తుంది . వీరు వైభవములను ఆదర్శము కొరకు త్యజిస్తారు. వారు శబరి, ఉడుత, పడవనడిపేనరంగు స్థాయిలో వున్నా తమని తాము అజరామరులుగా నిలుపుకుంటారు. తమని అనుకరించే చాలామందిని ఆకర్షించుకుంటారు. వారి అయస్కాంతక్షేత్ర ప్రభావము యొక్క విలక్షణత ఎక్కడెక్కడినుండో వేటి-వేటినో తీసుకొనొచ్చి ఆ బీజములను వృక్షములుగా తీర్చి దిద్దుతుంది.

ప్రతిభా పరిష్కారము యొక్క అజస్రలాభము పొందుటకు ఇవి సువర్ణయోగపు రోజులు. యుగసంధియొక్క ఈ రోజులలో, సాహసము కలిగిన ప్రాణవంతుల ఆవశ్యకత ఎంతోవున్నది. అవాంఛనీయతలను ఇటు వంటి పరాక్రమమె ఎదుర్కొనగలదు . హనుమంతుడు, అంగదుడు విశేష శిక్షణ లేకపోయినా, లంకను ఓడించి రామరాజ్యముయొక్క సత్యయుగ వాతావరణమును తయారుచేయుటలో జరిగిన యుద్ధమందు తమ పరాక్రమమును రుచిచూపించారు. ఇటువంటి పరీక్షాసమయము ఎప్పుడూ రాదు. సమయమును ఎవరు గుర్తిస్తారో, అవసరమున్న సమయములలో పొరబడకుండా తమ సాహసమును ప్రదర్శిస్తారో, వారు



ప్రతిభాధనులు అగుటకు ఇతర అనుష్ఠానాలు చేయవల్సిన అవసరము లేదు. సంయమము, సాహసము కలిపితేనే వరిష్ఠత అనే స్థితివరకు వెళ్లగలము. పుణ్యము మరియు పరమార్థముల రాజమార్గమును అవలంబించగలిగితే వరిష్ఠత అనే లక్ష్యము ప్రతివొక్కరికి లభిస్తుంది. ఆత్మసాధన మరియు లోకసాధన అనేవి ఒకే లక్ష్యముయొక్క రెండు చరణాలు. ఎక్కడ ఒకదానిని సరైనరీతిలో సొంతము చేసుకుంటామో, అక్కడ రెండవది దానితో అవిచ్ఛిన్న రూపముతో కలిసేవుంటుంది.

లక్ష్యమును ఏవిధంగా చేరుకోవాలో నిర్ధారించుకున్న తరువాతనే నిర్ణయము తీసుకోవడము సులభము అవుతుంది. తమ మనఃస్థితిని, పరిస్థితిని అనుసరించి సంపర్కములోవున్న పరివారముల ఆవశ్యకతలను చూసుకొని, ఏ క్రియాకలాపాలతో పని మొదలుపెడితే ప్రగతియొక్క ఒక్కొక్కమెట్టు ఎక్కుతూ పెద్దపెద్ద స్థాయిలలో ఏమి చేయగలము అనేది నిర్ణయించుకోవాలి. వ్యక్తి తన ప్రభామండలము ఉన్న క్షేత్రములోనే పూర్ణత పొందుతాడు అనేది దృష్టిలో వుంచుకోవాలి. ఒక్కడే ఎంత సమర్థుడైనా ఏమి సాధించ లేడు. తనవంటి ఆలోచనలు కలిగిన అనేకమంది సన్నిహితులను తోడు కలుపుకొని వారి సహయోగముతో పెద్ద అడుగు వేయడమే పద్ధతి, అప్పుడే, తనది, తన సహచరుల ప్రతిభ నలు దిక్కులా వ్యాపిస్తుంది.

సత్ప్రవృత్తుల సముచ్చయము, పరబ్రహ్మ-పరమాత్మ ప్రతిభల పుంజము. దానితో సంబంధము పెట్టుకునేవారు

సంకీర్ణస్వార్థపరతను తగ్గించుకోవాలి. అగ్నితో సంబంధము పెట్టుకునే ఇంధనపురాశి, జ్యోతిర్మయజ్వాలవలె మెఱుస్తూవుంటుంది. ఉత్కృష్టతతో సంబంధము పెట్టుకున్న వారికి ప్రతిభా సాధనాల భాండాగారములో ఎంతో ఎక్కువ లాభములు తప్పక లభిస్తాయి.

దిశానిర్ధారణ జరిగిన తర్వాతనే మార్గదర్శకులు అడుగడుగునా లభిస్తారు. ఎవరూ లభించకపోతే అంతరాత్మే ఆ ఆవశ్యకతను పూర్తిచేస్తుంది. ప్రతిభా ధనము కలవానికి ఎప్పుడూ ఓడిపోవడము, అభావగ్రస్తుడై వుండటము అనేది జరగదు. అతను ఎవరూ తనకి సహయోగము ఇవ్వడములేదు, ప్రగతిపథములో అవరోధములు ఎదురైనాయి అనే నిందారోపణ చేయడు. ప్రతిభయే వినమ్రతకు, ప్రగతిశీలతకు ఆధారశిల.

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 3

# యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1

ప్రథమ ముద్రణ : 2000 ప్రతులు
2008 - ఉగాది

మూల్యము : 10/-

అక్షరకూర్పు : శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి లక్ష్మిగోపాల్, శ్రీమతి వల్లీప్రసాద్
డిజైన్ : వై.హెచ్.ఎస్.ప్రసాద్, హైదరాబాద్.

ప్రకాశకులు : హిందీ: యుగనిర్మాణయోజన,
గాయత్రీ తపోభూమి, మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్థసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్థ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)